దమందె సాంబశివుడారసి స్వబుజు ... స్నహించెని । గ్జరపతి మెచ్చి దేసమతి సం
భ్రమమొందె మునీంద్రసంఘము । ల్సురసెధరిత్రి రంజిలె సముద్రము సంబెంగెన
లోకగాదిభూ । చరములు మోది తెక్ శుకులు సాత్వనతేయునకుద్భవించగక్ ✻
క॥ కురిసెన్ బువ్వుల వానలు । మొరసెన్ సురభేరులమరముఖ్యులనటనల్ । వొర
సెన్ సిద్ధులపాటమి । మొరసెన్ గిన్నరులగానములు రంజిల్లెన్ ✻ క ॥ ఆకాల
మున నిజాకృతి । నాకంబుననుండి శ్రితపినాకిని గతదు । శ్యాకిని హంత డాకిని సం ।
డాకినిజను వెంచె మదిని డాకొను కడకన్ ✻ ... ✻
వ॥ అదియును శ్రీ మహావిష్ణుపదసంభూతయును నఖిలలోకఖ్యాతయు భీష్మమా
తయును త్రిలోకప్రవాహినియును సముద్రమోహినియు పతితజనపావని
యును పరమపావనియును నమధికమధుకర నికరోపహితాసిత కువలయ చి
కురయు పుండరీకవదనయును మీనలోచనయు ముకురసమస్తికాకపోలయును మా
క్తికరదనయు సౌగంధికాధరోష్ఠయు పద్మినీలతా బాహుకలితయును పారిజాత
హస్తయును సరోజకోరకస్తనియు తరంగవళియును సరోవరనాభియును నధిగతగగన

మత్స్యయుతో నారాధితనిశంబయును మహాళ్యోరుభాసితయు పూర్ణచంద్రాననయు
మహాగాఢగంభీరనాభియు నవరత్నహారయు బృందారకసుందరీసందోహపరివృత
యును గుణపుంజకలితయు మందస్మితముఖారవిందయునై జనుదెంచి యప్సరాశ్రేష్ఠ
మారునకు సంగళసత్నసంబు మొదలగు బాల్యోపచారంబు లొనరించి పోషిం
చెనంత * క॥ అరణిని నించుట వాతం । బరయంగా నారణేయుండు శుకరూపా।
కారనారిగతహృత్కున్ । పూని వీర్యద్భూతుడగుట శుకుడనబరగెన్ * క॥ శుకు
డంబరసంచారా । శుకుడు మునుకప్యాదృష్టిసమ్రసూనసహస్రాం । శుకుడను గుణ
వార్ధిసుధాం । శుకుడు దిగంశుకుడు నాగశ్ఖిలుచుండెన్ * వ॥ అట్లుగావున *
క॥ తను జాతయై యమ్మునీంద్రుని । తనయుని ముందట దివ్యతరమణికృష్ణా । జనము
నవరత్నఖచితమగు । కనకపుదండంబు బడియె గగనమువలనన్ * చ॥ కమలభ
వుండుపచ్చికెనకంబు కమండలు విచ్చె నింద్రుడు తా । నమరవరేణ్యులేగి ముదమందు
చు నెన్నడు మాయనట్టి । స్త్రములిడిరారు లుమ్మనలు ధాత్రిసురల్ జనుదెం
చి దీవన । క్రమముల వేదపాఠములు గైకొని రమ్మునివర్యసూతికిన్ * చ॥ అతిశ
యమునంది శూలిప్రమథాధిపులందరు గొల్చి రాగ మా । ర్వతిసహితంబుగా వృ
షభవాహనుడై చనుదెంచి బ్రహ్మయం । యతులయి దేవతల్పొగడుచుండగ వ
త్తనయున్ మహాత్ముడా । న్వితముగ వేదరీతి నుపనీతుని గానొనరించె వేడు
కన్ * క॥ పుట్టినమాత్రనె యమ్మునిపట్టికి నిగమములు పాలువడి తండ్రికి మున్ । వ
ట్టుబడె నెట్లు వట్లనె । పట్టుపడెన్ శుకునకు దానె ప్రాప్తములగుచున్ * వ॥ ఇట్లు జ
ననమాత్రప్రాపితవేదయుక్తుండయ్యు నయ్యారణేయుండు లోకాచారపరిపా
టి నవలంబించుటకై యుపాధ్యాయావరణంబు సేయందలంచి * క॥ గురు
వులగు జనుల నెల్లను । గురువులమరకోటుల మరకోటుల నెల్లన్ । గురుడు గురుండని
గురునిన్ । గురునిగ వరియించె శుకుడు గురుతరభక్తిన్ * శా॥ ఆదేవేంద్రగురుం
డు జెప్పనక్రమాధ్యాపంబునన్ వేదముల్ । వేదాంగంబులు వేదసంస్మృతులు త
ద్వేదోక్తకర్మంబులున్ । వేదాంతంబులు మున్నుగాగల మహావిద్యాళిశేషంబు
లు । న్వేదవ్యాససుతుండు వాజవెవేవేగన్ను సూత్రంబుగన్ * క॥ మరిగురుస

నిధినుండి యా। తరుచు గ్రంథచర్యాబంధు గగిలిన బాధ్ధి। హరవరులకు భోగాన॥ వ్యాకరణి పతుడు మంత్రాని వ్యాఖ్యలసిద్ధి ॥ * గీ॥ అంతనత డెట్టి కన్యాంత సంత్ర మనసి వెగా నిజాశ్రమమునను న్న। తండ్రి పాలికి జను డంచి దడ యున్నె పుడు। దయాచరణ క్రింగాన వంగిలి మెలగె * ఉ॥ ఆద్యోత నామ విహారముః నాడుచుమందు నీం ధ్యానముల। న్నె యస్య మెలవ్ప కూడు కొని వెన్నడినించుం శాస్త్రసింతన। స్వైయ్యకనాట పాటుటుం కొని లోకము తోడి బాడి కై। యయ్యెడవిం జరించు శుకునారసి యూని తండ్రి మూట్లన ॥ * ఉ॥ ఆటలు పాటలున్న లేగి యమ్మని మానముల కూడియుంచుట। ల్నేటు కుపవచ్చు నేన భల నీరజనేత్రుడా నన్నిన్నట్లు యూ। గాటలుపాటలున్న గియమ్మని మానుల గూడియుండుట। ల్నేటుకుఁచు నే భల నీరజనేత్రుడు మెచ్చగ వున ॥ * గీ॥ ఓకుమార యుల్లు వ్రాంకు మా రాపులు। ఓకుమారహాస్య దేకుంకు। కుమారమణు నినెగా వ్యంబె తెగుడగా।నీకు మారమణుల నెయ్యమేల * క॥ వచింపుచుము వేదంబులు। ప్రచురించుము కలశాస్త్రగణ తులు భక్తి।రచియించుము తిక్కయుకెదా। రుచియించుము సదివేఁ గూఢ యోనర్పక॥ * వ॥ అని పలికిన యప్పటనుండియు స్వాశరహిం డ వేకజన్మ సంసిద్ధుండైన కారణ పురుషుండు గావున సాధన చతుష్టయసంపన్నుండై జితకోప చేతంబున యోగ సాంఖ్య జ్ఞాన సంపన్నుడయ్యె రనినని యుత్తరం గెత్రెంగింపుమని కాంతే యూరాడాగాం గేయు నినదు గటయాన *

—— * ఆశ్వాసాంతము * ——

క॥ ద్వంద్వజగత్త్రాభాస। ద్వంద్వభావ ద్వావధరదుఃఖాది। ద్వంద్వవికారాపి యా। ద్వంద్వ హృదయు భాగధేయుదశరధతనయా॥ ... *

ఉ॥ అండజయానకుండలి శయానవిశేష కుశేశయాననా। ఖండల వంశ్యమానవరిఖండిత శత్రుకృతా. మానసా। ఖండకు ప్రధాన మునినిష్య వచోజపితభిక్షాన్న। కోదండని దానసంగ శగహూత రావణదానవాననా॥ *

పంచచామరము॥ ధరాధరాధరార్థాన తీసు ధారాధరామృతాంబు తత్పరంపరానరాప్రకృత్యభావనావినో। చరాచరాచరస్వరూప సంతతస్తుతార్యకా। సురాసురాసురాద్యసాధ్యసూక్ష్మసార్థభాసురా॥ ... *

మాలినీవృత్తము.

మధుమురపదభంగా మానినీహృత్పద్మభృంగా। మధుగమృదులభాషా మా
తాసంతవేషా। నిఖిలజనమనోరా నిత్య[illegible]ప్రపూరా। బుధనుతగుణ ధామా
భూమిజాప్రాణనాథా ॥ ... ... ❋

గద్యము.

ఇతి శ్రీసద్గురులింగమూర్తి చరణకమల సేవా విధేయ తద్గురుకటాక్ష వీక్షణానుగ్రహోపలక్షిత శ్రీగాయత్రీమంత్రోపాసనాప్రకార జ్ఞానధౌరేయ తన్మంత్రాధిష్ఠానదేవతాతత్త్వానుసంధాన లక్షణభాగధేయ వేదాంత కవితా విచిత్ర విధేయ బ్రహ్మవిద్వజ్జనగేయ పరశురామపంతుల రామమూర్తినామధేయ ప్రణీతంబయిన శుకచరిత్రంబను వేదాంతగ్రంథంబునందు ద్వితీయాశ్వాసము ॥ ... ... ❋

శుకచరిత్రమునందలి

ద్వితీయాశ్వాసము

ముగిసెను.

శ్రీరస్తు

శ్రీ హయగ్రీవాయ నమః

శ్రీ సీతారామచంద్ర గురుపరబ్రహ్మణే నమః

శుకచరిత్రము

తృతీయాశ్వాసము.

శ్రీమచ్ఛుభగుణగణమా। యామానుష దేహధరణ యాగోద్ధరణా।
హేమాభరణ సుజనహృ। త్సీమార్ణవసీతకిరణ సీతారమణా ॥

గీ॥ అవధరింపుము పాండుపుత్రాగ్రజునకు। నాపగాపుత్రుడిట్లనియెసతిచెప్పె। తండ్రి జెప్పినసద్బుద్ధిదలచి శుకుడు। బుద్ధిలోనిట్టులని తలపోయదొడగె॥ క॥ నిత్యంబగుపరమార్థము। నిత్యంబని తలచి తెలియనేరని మర్త్యుల్। నిత్యము గా నీప్రపంచము। నిత్యంబని కాంచి మమత నిలుపుదు రెపుడున్॥ ఉ॥ నిత్యమె దేహగేహములు నిత్యమె పత్నిసుతాదులర్థముల్। నిత్యమె వస్త్రయానములు నిత్యమె పల్లెలు పట్టణంబులు। నిత్యమె దేశకాలములు నిత్యమె రాజ్యవిభూతి లోకముల్। నిత్యమె భూతముల్ ప్రకృతి నిత్యమె వెస్సది యెంచి చూడగన్॥ వ॥ అదియుట్లుండేని॥ సీ॥ తనువు నిత్యంబని తలపోయ నదియును గర్భంబునం దొక్కకరణి నుండు। నుదయమొందిన యప్పుడొక చందమున నుండు బాల్యంబునం దొక్కపగిది నెలరు। కౌమారమున నొక్క కైవడి భాసిల్లు జవ్వనంబున నొక్క సరణి వెలయు। వార్థకంబున నొక్క వడువున విలసిల్లు మరణంబునం దొక్కమాడ్కి దనరు। నట్లు దనరుచున్న నది నిత్యమనదగు। నాదివిభుల భస్మముగ చూడనరు। గాన

బుద్బుదంబుగనతి స్థిరంబని త్యంబు నిశ్చయంబు దలచి చూడ॥ క॥ మందిరము
లు నిత్యంబని॥ డెందంబున దలప నవియు డిందుపడంగా। నందరు గానరె కను
గొ। న్నందుకవని సాక్షులు దలనవిగ్గిట్టుటయున్॥ ఉ॥ పత్నిసుతాదులెల్లప్పుడు
బాయక యుండుట నిత్యమంటిమా। పత్నిసుతాదులున్ పుడమి ప్రాణికి యో
గము నొందిరేని త। త్పత్నిసుతాది దేహములు పావకకీలల గాల్చి గృహ। ద్వా
త్తములతోడ తీరములయందు తపంబొనరింప జూడమే॥ గీ॥ ధనము నిత్యమని
న ధనము సంపాదించి। దాచువాడొకండు తదనుభవము। గాంచువాడొకం
డుగాక యెవ్వనిధనమెవ్వడనుభవించు నెంచి చూడ॥ గీ॥ వస్తువాహనములు
వచ్చునే కోరిన। వచ్చు వేళ తానె వచ్చు వదలి। పోవు తరిని తానె పోవు నింతియ
కాని। యవియు నిత్యమనుట బరయ కల్ల॥ ఉ॥ పల్లెలు పట్టణంబులొక పట్టున మి
క్కిలి నుల్లసిల్లు నా పల్లెలు పట్టణంబులొక పట్టున పాడగు నొక్క పట్టునన్।
పల్లెలు పట్టణంబులగు పట్టణముల్ జెడి పల్లెలౌటచే। పల్లెలు పట్టణంబులకు
బాల్పడి నిత్యత గల్గునె గతిన్॥ చ॥ ఒక తరి సస్యసంకలిత మొక్క
తరి న్నదధాన్యసంభృతం। బొకతరి గ్రామసార్థయుత మొక్కతరిన్ స్వనపద్వ
తోగ్రదం। బొకతరి తాపసోపహిత మొక్కతరిన్ మృగపక్షిపూరితం। బొకత
రి సర్వశూన్యమగుచుండుట దేశము నిత్యమెట్లగున్॥ గీ॥ అవని దినవారపక్ష
మాసాబ్దయుగము। లరుగ దినవారపక్షమాసాబ్దయుగము। లరుగు దెంచును
నశ్లైనన దియు రెండుగ। నిత్యములకు లేమికాలంబనిత్యమరయ॥ మ॥ బలహీనుండ
గువాని రాజ్యములు సంప్రాప్తానుసారంబునన్। బలవంతుండు గ్రహించును
త్కళిత సౌభాగ్యంబులొందున్ [illegible] బలవాచాపృథివీ యటన్న వచనప్రా
గల్భ్యమున్ సిద్ధమై। నిలువన్నింతియకాని రాజ్యములకున్ నిత్యత్వముల్ గల్గు
నే॥ క॥ రాజ్యములకు నిత్యత్వము। త్యాజ్యంబని జెప్ప ధరియు ధారుణి భూ
రాజ్య విభుత్వంబులకున్। త్యాజ్యము నిత్యత్వమను ముదలపంబనియే॥ క॥ లో
కములు నిత్యమనుచు వి। లోకింప మొదల్బవము గలుగుటకు దినా। లోకంబు

బులోకస్థులు । లోకేశులతోడ జెడి విలోపము నొందుఁ *క॥ భూతములు ప్ర
కృతియందు । దూ్భతములగు నెట్టులట్లు బొలయునమ్మ బ్ర । ఖ్యాతిగ శ్రుతు లెరు
గించుట । భూతములకుఁగల దెంత్యభూతత్వంబుఁ *గీ॥ ప్రకృతి నిత్యమనియెనపరి
కింపనది యాంపం। ధ్యాయు హూరుభంగి నప్ర పంక। జంబుకరణిశశవిషాణంబు భ్రా
తి। భావమగునుతత్వపరులయందు *గీ॥ ఇన్ని జెప్ప నేల నెంచి జూచిన భూత।
భౌతిక ప్రపంచవటలమెల్ల। నస్థిరంబనిత్యమని శ్రుతుల్ బలుకు నె ।ద్దలు వచింతు
రాత్మ నలపనిజము *అట్టుగావునా *క॥ పరమార్థము నిత్యంబ । ప్పరమార్థ
ము దెలియువారిబాయక నేనా। పరమార్థము తెలిసెద న। త్పరమానసవృత్తి తు
డనగుచు బహుయత్నములఁ *ఆ॥ అని యిష్వకంబున నిత్యానిత్య వివేక ప్రశ
స్తుం డై వెండియు శుకుండిహాముత్రార్థ ఫలభోగవిరాగోత్సాహంబున
నిట్లనియె *క॥ ప్రకటంబులగుచు భువి నైహికభోగంబుల నంగత్ర యీషణము
లు దైహికలోకసుఖములామ। ష్మిక భోగంబులుగదా ప్రసిద్ధి వహించుఁ *క॥
ఆం దైహికంబులనఘున। తంపలపథ నేషణంబు దారేషణము। పొందెడుపుత్రే
షణమని। యందరవని గాంతు సేయనవి సౌఖ్యములే *గీ॥ సౌధదిధనముగలు
గసుదతియు గలుగును। సుదతిగలిగె నేని సుతులు గలరు। సుతులు గలిగిరేని సు
గతి గల్గునటంచు। తొలుత ధనము నొందదలుపుచుండ్రు *క॥ ధనమార్జించుట
లార్జించినధనమిల దాచుకొనుట చింతలుడిగిత। ద్ధనము పరులపాల్సేయుం
ట। గనుగొననత్యంతదుఃఖకరమెట్లన్న *ఉ॥ మాయలమంత్రతంత్రములమం
త్రిపురోహిత భృత్య సేవక। న్యాయములన్ ప్రభుత్వముల నాటకవిద్యల వైద్యభా
షలఁ। కార్షికవృత్తులన్ దురితకర్మములన్ వ్యవహారకర్షకో। పాయములన్ ప
దార్థములపారము పార్జనసేయు మర్త్యుడుఁ ॥తరల॥ మధుకరంబుల నేకమై
సుమంబులం గల తేనియల్। యధికతం గొనితెచ్చిపెట్టిన యట్లు పెక్కువిధం
బులన్। యధమకృత్యములాచరించిదురాశనెమ్మది ద్రిప్పగా। యధనము కో
క్కకాను గూర్చి మహోష్ఠదార్థము నైగొనున్ *క॥ యీరీతిధనము నైకొని।
యేరికిగన రాకయుండ నేబుటక్కారమై। పారంబు లేనిచింతా। పారంగతుడగు

చుదుఃఖపడుభయపడుచుఁ * మ॥ తనకర్థంబు గలుంగునంచు విని యేతమ్ముల
మధిఁ గాంచరో। వనిత గారుడురో సుతుల్ జెరుతురో వైరు ల్ పగల్సేతురో। ఘనుల
ధీనంతురో రాజు మంత్రివరులఁ గాంక్షింతురో చోరులుం। గొనిపోనెంచురో
యట్లు మూషకాలో గుందించు తద్రక్షకై॥ గీ॥ ఇట్లు గుందికుందియే కాంతమున నెం
ద్వ॥ డెరుగకుండ తనకు మరపు రాక। గురుతుపడగ నొక్కగురి జేసి భూమినొ
క్క చోట దాచియ దియె జూచుచుండు * కావున * సీ॥ చెలిమంచి స్నేహ్ములు
సేయించుమనియన్న కొడుకులుద్యోగంబు కోరకునదుగ। చుట్టాలు పిందుబు
సౌఖ్య సూచన సేయ స్నేహితులాపద జెప్పి కోరె। అర్థులు సమయంబు లరసి
సేతురుటు సాక్ష్ర ప్రభువులు ర్బంధ పరచవడ। మంత్రులు గుప్తంగ తిజేసి యా
చించ చోరులు లోలోన చౌర్యవ సేయ। తను వువిడు కూగా నిధనమునొంద నొక్కి
త। చన్వు విడువడింక చచ్చిమీద। పడి పిశాచమగుచు వసించు పగాబోలు। యె
రుగరాదు దీని కెంతబలము * మ॥ తనవారల్ మరి తానె రుల్లుడుచు చుట్టంబు ద్రిప్పిం
చియాకూడబె। ట్టినవిత్తంబొకయించుకంత వ్రయ పెట్టివేళ లేతెంచినఁ దనలో
కా నెవ్వరి చూచి నింకమమత న్నద్వ్రక్రియానంతరం। బునవాడు ద్వాని బ్రతుకునో
బ్రతుకఁ డో బుద్ధి విచారించిన * గీ॥ కలవు తొట్టుతాను తనవారు గుడువక। ధరణి
నొక్కచోట దాచు ధనము। దైవగతియుదప్ప తస్కరుల్గాని మీది। దుఃఖజా
లము నకు తుదయు గలదె * కావున ॥ చ॥ తమకు ధనంబొసంగునని దల్చి ధ
నేచ్ఛ లజిక్క నద్దురా। త్తములగుచున్న స్వసర్గ ములు దప్పి దురాగ్రహ ధనజేరి పొం
దుభూ। రమణకు మారదారుణశరాసనశక్తి శరాగ్ని సగ్రయా। ర్ధమునకు
టూద్భవాంత్యఖిలధాత్రిపారత్ మృతిబొందజూడ వే * క॥ కావున విత్తంబిడు
ముజు। గా వింపుట కధికమైన కారణమని నే భావించి విత్తవాంఛలు। బోవిడి
చెదనాడు సొంతపుంజమూదోలగఁ * క॥ కారేరణ మైన మనసుఖ। సారంబని
యున్న సదుసంప్రాపితదు। స్సరల పోడుఖములకు। పొరంబున లేదుగా దిని
పరికింపంగఁ * ఉ॥ మూత్రవిలంబు వల్ల నొకమూత్రబిలంబున జొచ్చి వెండి
యుఁ। [illegible] తనుల క్రిమి మూరసర [illegible]। గా తముగ

ల్లి చెలఁ బ్రపంచిత గైకొని దుష్ప్రయత్నఁ బొందియాసక్తిమాత్రఁ బిలంబె యాశపడి మో
హము నొందెద రజ్ఞులేమనఁగ ॥ క॥ ఆరమణీసుఖమునకునా । గారము మెడఁగట్టు
కొనినవారు ముక్కు లైనిఁ । సారము లగువివిధవ్యా । పారముల జెరించి పెక్కుబా
ధలఁబడుచుండ్రు ॥ క॥ అధరమునంగలిమధు । రాధరరసములఁ బయోధరంబుల
రతికాఁ స్త్రీతాత్కరగృహసంగతులను । బాధరతులనిలుపుమనను పామరుఁడగు
చుఁ ॥ సీ॥ అధరోష్ఠమున సౌఖ్యము వచ్చుననందు మొనసి లాలా చ్ఛిష్టము
ల జనించు । కుచయుగంబున సుఖప్రచురమాననవనియలఘుమాంసగ్రంథుల
గుడనిక్కి । కామలాంస్త్రీ గేహసంగతిసౌఖ్యమనఁ దందు మూత్రరక్తములిమ్ము గ
స్రవించు । నన్యోన్యరతులయందగు సుఖంబననది యత్యల్పమాత్రమైయలరు
చుండు । గాన నెన్నంటఁ జూడఁ గామినీశరీరములయందు హేయవికారములు
న । గనిగియుండంగ వారిపై కాంక్షఁ జేసి । యొరసియుండెదువారల శేమిసుఖ
మ ॥ వ॥ తలలోపేనలు కండ్లలోనఁ బుసిదంతశ్రేణిలో తాపి । నులలో జీబిలి
నాసలో బడిశము నోటిలో కఫము ... లు । స్త్రీలమూత్రంబులు మేనిలో రుధిర
దుర్మాంసక్రిమిసమూహముఁ । స్త్రీలయందు హేయముగాన తింగనరు కామాంధుల్ల
జ మర్త్యులకు ॥ గీ॥ అట్టి హేయరూపమును విచారింపక । వెఱ్ఱిబట్టినట్లు వెలది
యందు । మనసు తగిలి మదిని మరనభూతమునొకి । జెప్పనట్లు హితవు జేయుచుండ్రు
ద్ర ॥ కాంభోజి ॥ సీ॥ కలికి యొక్కతె తనకు నలగన్పడకున్న గన్పట్టి ముచ్చట్లుడుప
కున్న । వలసినవస్తువుల్ వ్రక్కచ్చి తెమ్మన్న తేకున్న నలుకలు దెలుపుచున్న । జా
రబుద్ధులఁ జిక్కి స్వవశంబు గాకున్న స్వవశమైకూటమిజరుపకున్న । తనునలంకా
రంబుదిద్దుచుకొని యున్నవారి ప్రసవాలచేత నొచ్చియున్న । మఱియుఁ గొన్ని వి
పమమార్గముల్ గైకొన్న । తలవులోనవలపు గలిగియుండు । మదివిరాగమై
నఁ దుదలేని దుఃఖంబు । ప్రాప్తమొందు సుఖముఁ బడయఁ డెందు ॥ అట్లగుటం జేసి ॥
మ॥ అగసంహారుఁడ వంగసంగతి నహల్యం జెందిత ప్ప్రార్తృశా । పగతుం డైవగ
జెందె దేవేంద్రుఁడు బ్రహ్మ స్వాంగనాసక్తుఁడై । తగువాం దెన్నగ రావణుండవనిజా
తం దెచ్చి శ్రీరాముచే । దెగటార్పంబడెఁ గాన దుఃఖమయమీ స్త్రీసంగమాసక్తి

యుఁ * క॥ కావున దారాపేక్షలు। బోఁడిమి నవా దేహము పుణ్యుఁడటం చనఁగా
భావించెద తద్వాంఛా। భావుడనైయుండెద మస్వభావము లోడన్ * క॥ సుతవి
పుత్రేషణమైనను। పరమసుఖంబనితలంచఁబలువైయుందుఁ। పరిమితమగు తోవి
దుఃఖము। పరివృతమగుతనయుబద్ధపామరమతికిన్ * క॥ సుతుఁడొక్కరుండిదుఃఖ
ముధర। సుతుఁడు పుడిసిన దుఃఖమట్లు నడియక యున్నన్। సుతుఁడొదవుఁ బుడమి
తితో। సుతునకొకహానియుఁ గవగచు దన్నిలపించున్ * ఉ॥ హాని యొకింత గల్గిన
ప్రియాత్మజుఁడుద్భవమొందెనేని వా। తానలసేతభూతపవనాగ్నిమృగజ్వరము
గ్ధయాప్తినే। హానిగలుంగునోయని యహర్నిశముఁ బరడిల్లుచుందురం[illegible]
నియు తే। పెంపుగొనునవ్వ [illegible] చింతలనంగ వెట్టుగన్ * సీ॥ [illegible]
దగుపెంపుగొనకున్న తనక [illegible] బడకున్న గర్వాగ్నిగొ । దుష్టులు రాకున్న సుత
లు లేకున్న విడిబడిచను చున్నకునసకున్న। పో జగ్గకయున్న నొకమాట వినకు
న్న చదువులు శాస్త్రములు జడపకున్న। వశముగాకున్న వాహనా[illegible]ండకయు
న్న జారచోర క్రియలు లుపుచున్న । సబల్లుడై యున్న దుష్పత్యుడైనఁ దా॥
రోగజనుండైన దారిద్ర్యయుక్తుడైన। క్లిదంక్ర లక్షణంబు దలపవశమె। గాను
పుత్రేషణంబు దుఃఖంబె తలప * వ॥ అట్లుగావున * తరల॥ తనమనః ప్రియభా
మినీవశతన్ గుమారునిదండకా। వనికిబోవగనంపినంతట వానిబాసి కృశించుచు
న్। తనయు వాసన చేత రామునితండ్రి ప్రాణము బాయుడే। తనయ వాసనకంటె
నెదుఃఖము ధాత్రియందుగలుంగునే * క॥ జగతిన్ స్మృతులనపుత్రః। స్యగతి
ర్నాస్తియని జెప్పినంత నదుఃఖంబగపడజేసినదండ్రికి సుగతి యొసగుటను గాంగ
జేయుసుతుడనితలపన్ * మ॥ భువి నెవ్వారు జేయుకర్మమత డేభోగించుచు
నంచున్ స్మృతుల్। వివరించున్నదిగాక తండ్రులకున్ లేశేన తుల్యన్[illegible]
విశేషంబులనుందురంచు నొకజన్మంబొందరాకుండను। ఘ్యూవనేతండ్రికి నెన
త్తుండుగతిచేయూర్చెప్పిన్వాచారింపగన్ * గీ॥ గానశాస్త్ర శతులుగా వేటి [illegible]
లు। చేరి యు విపరీతసేయనేల। పుడమిలో దలంపపుత్రేషణంబులో । వి[illegible]
నాదె సుఖము బడయునెపుడు * వ॥ అనియుఇహలౌకికంబులత్యంత దైహికంబు

గుటనేహికంబులని విచారించి మరియు నేతత్సాధనంబులైన కృషివాణిజ్యసే
వాయాచనాదిలౌకికంబులు సుఖప్రదాయకంబులని వివేకించిన * క॥ కాయ
క్లేశంబధిక। వ్యయామము వాయుసీతవర్షాతపగ। వ్యాయాసంబన్యానవా
ఘాయంబై యుంట దుఃఖపదమే కృషియుఁ * క॥ వాణిజ్యంబనృతాద్యనుచ
య। భోజ్యము నిజవర్ణమునకపూజ్యముధర్మ। త్యాజ్యమ్మైనయొప్పేదువా।
ణిజ్యము బహుదుఃఖములకు నెలవై యుండుఁ * చ॥ కులము గుణంబు శీలము
నుగోత్రము పాత్రము పేరు పెంపుదో। ర్బలము ప్రతిష్ఠయుఁ యశము పౌరుష
మ్ముందగు సాంప్రదాయముఁ। దలపకసిగ్గు లేకమదితక్కువ లెక్కువలెన్నబో
వ శే। కుబ్జుని నైనగొల్చి మనగోరెడి సేవకవృత్తి సౌఖ్యమే * క॥ ఖిడియంబు
వలపు నెమ్మది। మడిబడ వినయంపు వాక్యముల దైన్యముజూ। పడ వేళలర
సియుంతరుల। నడిగెడు గడు యాచకత్వమగు దుఃఖంబుఁ * క॥ కావున కృష్యా
దికముల। గావింపుట లెన్నతరము గాని క్లేశం। బావిర్భవించు ననియా వి। గాకం
పనివాడు సుఖము గాంచు ధరిత్రిఁ * వ॥ యని యైహికంబులును। తత్సాధనం
బులైన కృషివాణిజ్యాది సాధకంబులును మహాదుఃఖప్రాభావికంబులని విలో
కించి మరియును * క॥ ఆముష్మికములైనం। గామించి భుజింపసౌఖ్యకరములట
న్నఁ। యాముష్మికంబులాసుర। కామిని భోగంబులంద్రు గాదె ధరిత్రిఁ * క॥
ఆలోకసత్యధరవా। నాలింగనరతి సుఖములనారసి చూడఁ। యీలోకసత్యధ
రవా। నాలింగనరతిసుఖములయట్ల వెలుంగుఁ ॥క॥ కాయంబుల నొందవు సుఖని।
కాయంబులు స్వర్గసుఖనికాయ్యములగుటఁ। హేయంబులధరాధి। ప్రాయం
బులు సంతతాశుభప్రాయంబుల్ * క॥ ఆలోకస్థులు మరియుఁ। నీలోకస్థులగ
తిన్న దేర్ష్యాద్యోషీ। చ్ఛాలోభమత్సరాదుల। ప్రేలుచు వర్తింతు రెపుడు ప్రేమ
లు లేకఁ * చ॥ ఒకనిపదంబొకండు గొను నొక్కని భార్యనొకండు గైకొను।
న్నొకనికొకండు దిట్టుకొను నొక్కనికొక్కడు వధసేయు నం। దొకడు కృశిం
చు సంతసిలు నొక్కడు నంచును జెప్పుచుండ దై। వికములు సౌఖ్యమంచనుభ
వింపగగోరెడివారి నేమనఁ * గీ॥ అట్లు దుఃఖీ రూపమైన వేదజ్ఞులె। టదంకం

బులవనినాచరించి। తత్సుఖంబులొందవలవదురననది। మోహవశతఁ గాకము
క్ష్యమగునె * చ॥ సవనమునస్వదుఃఖమది సల్పినసొంతముగా యథావిధం।
బవుటయు దుఃఖమైనమృతమందినమీఁదట దుస్సహాప్తిదా। నవుననివేదము
ద్దెలుపునట్లయినందుఁ దియానోకాదొకో। కవుటఁ గలింగెనేనియది యస్థిరమైన
ను దెంచుచూడఁగన్ * ఉ॥ కావున సవ్యసాచి కినికంసవిరోధిసకాములై త్రయీ
భావవిధుల్ క్రతుక్రియల బొల్పడి పుణ్యములందివానిచే। దైవికభోగసంపదలు
తా లిమితోఁ భుజియించితత్ఫలా। భావములొందగా మనుజభావమునొందు
దురంచుఁ జెప్పఁడే * గీ॥ అట్లుగావున బుధమునాముష్మికములకౌ। క్సాధనంబు
లైన సవనకర్మ। తతుల విడుచువాఁడె ధన్యుఁడట్లౌట తత్త్యాగంబువదిలి పరమ
గాంతు నేను * వ॥ అని యిహలౌకికాముష్మికభోగంబులయందనురాగంబు వి
రాగంబు నొందించి వెండియు శమదమోపరతితితిక్షాశ్రద్ధాసమాధానంబు
లుగలిగినవాఁడు సుఖియనితలంచి * క॥ వెలపలవిషయంబులలో। పలరాగా
దుల జరించు పటుమానసము। స్థలమలిపి శ్రవణమననా।దులనిలుపవలంచు శమ
మదోరకొనియుండున్ * క॥ విభ్రాంతిగ విషయంబుల। కభ్రమతఁ జరించునింద్రి
యములమలిపినే। నభ్రాంతం బాహ్యేంద్రియ। శ్రవణాదులవహించు దమమె
నరింతున్ * ఉ॥ కర్మమొనర్పఁ జన్మములు గల్గునొ నర్పమిదోపమాటచే। కర్మ
మొనర్పఁ డించుటయె కాయుపరత్యనుభూతియండ్రు బుధుల్। మర్మమెరింగి బుద్ధిన
భిమానము లేకన కర్మదృష్టిసత్కర్మమొనర్ప నోపరతిగాయని చెప్పుదురాత్మ
వేత్తలున్ * వ॥ అదియునుం గాక * క॥ చింతలకు విషయపట్టులకు। వంతలో వడి
నేగుబహువిధేంద్రియములక। త్యంతశ్రవణాదికమునిరంతరమలవరుచుట
యుపరతియండ్రు బుధుల్ * క॥ కావుననిం దేయుపరతి। సేవింపుచు నిత్యసుఖ
ము జెందెదనిమతిన్। భావింపగను పరతిపరి। ప్రవర లేదు సాధనంబులవలంగ
లవే * క॥ నిందించిన సంతతమును। నందించిన మేలుకీళ్లు నచ్చినదుఃఖం। బొంద
సుఖమొందని ప్రియ। మొందప్రియంబొందసమత నోర్పువహింతున్ * గీ॥ గు
రునియంచు గురుడు గుఱుతుగాఁ జెప్పిన। మంత్రమందు దభిమానిమైన। దైవమం

ము దైవతత్త్వంబు దెలిపెడి। శాస్త్రమందు శ్రద్ధజరుపుచుండు ✻ ఉ॥ ఏనెఱిఁగిన స
ద్రిష్ట్వరహ్యాదింద్రియబుద్ధులహర్నిశంబుఁ బూ। ర్వానుభవాభిలాషవిషయం
బుల శేచనువానిమళ్ళినా। నానిగమాంతశాస్త్రవచనశ్రవణాదులనిల్పుతత్స
మా। ధానమెమన్మనఃపరనిధానము గాఁగొని యభ్యసించెదన్ ✻ క॥ సాంఖ్యజ్ఞ
డదీశ ప్రత్యక్షీకరంబమితసుఖనిదానము సంసారదుఃఖభవహారము జన్మని। మో
క్ష ప్రసన్నమైన మోక్షము నపేక్షింతున్ ✻ వ॥ అని యిత్తెఱంగున నిత్యానిత్యపదా
ర్థవివేకియు నిహాముత్రార్థఫలభోగవిరాగియు శమాదిషట్కసంపత్సం
యోగియు ముముక్షుతాసంయోగియు నగు శుకయోగి తండ్రి పాలికిం జనుదెం
చి సాష్టాంగదండప్రణామంబులాచరించి కరకమలంబులు ముకుళించి సవిన
యంబుగా నిట్లనియె ✻ క॥ లోకంబున మోక్షమునక। నేకపథంబులుగలుంగు
నెయ్యదిగలదం। దేకపథంబొక్కటియది। చేకొన సులభముగ నాకు జెప్పవె
తండ్రీ ✻ వ॥ అనిన వేదవ్యాసుండిట్లనియె ✻ గీ॥ ఓకుమారపుడమి నెంకడుము
న్నైజ్జైనర్విడదుగ్గరానిగోప్యమడిగినాడవైన నీవు దీనికథ కొఱవడ్లొటి। నేర్పరిం
తు వినుము వివేకబుద్ధి ✻ క॥ అత్యయగురుకారుణ్యక। టాక్షోదయతత్త్వమసిమహా
వాక్యప్రాప్త్యైకాత్మజ్ఞానమె। మోక్షమునకు ముఖ్యమార్గము విలోకింపన్ ✻
గీ॥ అనిన శుకుడు [illegible]త్తి కాగమాంతజ్ఞానమగును ముఖ్యమార్గమై వెలుంగ। సద్గు
రూపదేశసంప్రాపితజ్ఞానమనఁ బని ముఖ్యమార్గమనగ నేల ✻ క॥ అనవేదవ్యా
సుండిట్లను ధారుణిలోఁ గననిగమాంతజ్ఞానంబు సద్గురుకారుణ్యంబున నే
ప్రాప్తము సిద్ధిఁబొందుచునుండున్ ✻ వ॥ కావున ✻ సీ॥ రాజముఖ్యుడు లేనిరా
జ్యంబు చాడ్పున ప్రభువరేణ్యుడు లేని పల్లెమాడ్కి। యభిమాని లేని గృహంబు
చందంబున పురుషుండు లేని పూబోణికరణి। తల్లిదండ్రులు లేని తనయునిపోల్కి
శిక్షాక్రమము లేని శిశువు రీతి। బలువుకావలి లేని పైరువంటల భాతి పరిపాల
కుడు లేని పశువు పగిది। యంబుగతి యా లేని యంకురంబులభంగి। దేహి లేని రిత్త
దేహమట్లు గురువు లేని విద్య మూఢదెవ్వరికైన। విశికినైన దైవవిభునకైన ✻ చ॥
గురుఁడు గలింగి విద్య సమకూడక యుండుట గాదనేటికా। సరసిజగర్భశక్రసుర

చారణకిన్నరసిద్ధసాధ్యకింపురుషఖగోరగామరరిపుప్రముఖుల్ సశరీరులై ది
విఁ ।మురయుచునల్పసౌఖ్యములను స్తుతులుగాక వసింపజాలరు మే ॥ *
క॥ కావున గురుకరుణావి।ర్భావాత్మజ్ఞాన మేశుభంబగునిర్వా।ణావాప్తి కే
మార్గము।నావుడు శుకుఁడిట్టులనియె నయముదలిర్పన్ * క॥ గురువుల నెట్టి
వారలు।గురువుల నేత్రోవ నెట్లు గొలిచెదరెట్లున్ । గురువులుపదేశమిత్తురు।
గురిపడ నన్నియును నెరుగఁగోరెద జెపుమా * వ॥ అనిన సత్యవతీసూనుండిట్ల
నియె * సీ॥ ధరలోన శిష్యవిత్తాపహారులు వేదశాస్త్రవేదులు పలాచారరతు
లు। కామరాగాదిసంకల్పసిద్ధులు దురహంకారదంభదర్పాదియుతులు। బహు
వేషభాషాప్రభావసంపన్నులాచార్యులనేకులుసంశ్రయింప। తలతురింతియె
కానిదలపోయ శిష్యహృత్తాపహారులు బ్రహ్మతత్త్వవిదులు। గతకులాచారులప
హృతకామరాగముఖులహంకారదంభప్రముఖవిదూర। భావనలవేషభాషా
ప్రభావులగుచు। నొరయుచుండెడు గురుఁడతిదుర్లభుండు * వ॥ అట్లగుటం జేసి
గురుశబ్దార్థంబు వినుము ॥ ... ... *
గీ॥ పటు గుకారము నెడు ప్రథమవర్ణము ప్రకృత్యాదిగుణసమాశ్రయము రుకా
రము ద్వితీయవర్ణము బ్రహ్మమట్లౌట।గురుఁడనంగ త్రిగుణపారుండు *
గీ॥ ఆద్యమగు గుకారమంధకారము తేజ।సంజ్ఞ గురుకారమట్లుగాన । గురుఁడ
నంగ శిష్యగురుతరాజ్ఞానాంధకారనాశకప్రకాశుడనఘ * వ॥ అట్లగుటం జే
సి గురుస్వరూపం బెఱింగించెద నాకర్ణింపుము * సీ॥ మూలప్రకృతి మూలవా
లంబు సుఖదుఃఖములు బీజములు గుణంబు లతిసువేళ్లు। పురుషార్థములు రసం
బులు నింద్రియములు మారులూర్పులుస్వభావంబులోనభావ। ములు పోట్ప్రో
కృతులు పురువైన శాఖలు నేటిరంధ్రంబులు కోటరములు। ప్రాణంబులాకు
లు విషయంబులిగుళ్లు రాగాదులు కురుచకొమ్మ। లెలమిఁ గ్రియలెల్ల విరులు జీ
వేశులందు పక్షులు గల్గు సంసారవృక్షమెక్కి। నరకకూపంబులో బడు నరు
ని నెవ్వఁడుద్ధరించునువాఁడె గురూత్తముండు * సీ॥ ఘనతమంబని మోహతమతం
బు విహారింపఁ తలతరజంబనెడుసస్యంబు మొలగ। మహితరోమంబజముఖరంబు

ఘోరిమ్ముంతపవరకామమనెడు శైవలము గప్పు। మదమత్సరము లనుమండూకము
లు జేరపాపలుకోగములనుబుగ్గలాడగ। వెసులోభము నియెడు ఫేనంబు చేలా
తవినరి మోహంబను వేలమలర। జన్మమృత్యువులను భంగములు నెప్పు। దుఃఖ
మనుజలవాహిని దోలగతుండ। భవజలధిలోన మునిగి నేడిపింపినెవ్వ డరసిందరి
జేర్చువాడెస ద్గురువకుండు * సీ॥ గురుమంత్రనిష్ఠానుకూలుడు గానై శిష్యుగు
రుమంత్రనిష్ఠానుకూలు జేయు। వివిధవేదాంతార్థవిదుడు గానై శిష్యువివిధ
వేదాంతార్థవిదుని జేయు। సగుణసాక్షాత్కారశాలి గానై శిష్యు సగుణసా
క్షాత్కారశాలి జేయు। బ్రహ్మానుసంధానపరుడు గానై శిష్యు బ్రహ్మానుసంధా
నపరుని జేయు। ననుపమాత్మసుఖదవిజ్ఞానంది శిష్యు। ననుపమాత్మ తపదవికి
నంపునెవ్వ। డతడె భక్తహితార్థమై యవతరించి। నట్టి సద్గురువరుడని యూర
యావలయు * గీ॥ శాంతమవ్యక్తమజరంబు శాశ్వతంబ। తర్కవేద్యము నిర్గుణం బసం
బు చైతన్యభాజము। నాదబిందుకలాతీతమాదిమూల। మగుపరబ్రహ్మమయుడె
వ్యక్తడె గురుడు * శా॥ నానాబుద్ధ్యరిక్తుడభ్రభువనానంద ప్రదుండేకవి
ద్యానిష్ఠుండగుణుండు కేవలుడు భావాతీతుడద్వైతి బ్ర। హ్మానందుండమలుం
డు తత్త్వమసి ముఖ్యార్థుండు నిత్యుండు వి। జ్ఞానాంగుండచలాత్ముడెవ్వడతడా
చార్యుండు సేవింపగన్ * క॥ ఏపదము ఖండమండల। రూపకమును చరాచరవ్యా
పాత్రిజగ। ద్వ్యాపకమగుభువి నెవ్వం। డాపదమెరిగించునాతడాచార్యుడౌ
నగున్ * క॥ సరసీరుహసంభవుడా। పురుషోత్తముడ భికాపిభుండఖిలజగ। త్పు
రిపూర్ణబ్రహ్మంబే। పురుషుండైయుండువాడెపో గురుడరయన్ * క॥ ఎవ్వ
నియనుగ్రహంబున। నివ్వటిలు ముముక్షుమయుడనేనిక నాయాదిచ్ఛ్వయముకల్పి
తమని। నవ్వుచుపనిసి యుంచు గురుడనంబడునతనిన్ * క॥ అజ్ఞానాంధునికన్ను
లు। విజ్ఞానాంజనశలాకవిప్పించునయే। సుజ్ఞానియుతడు గురుడని। ప్రాజ్ఞులుపా
దిసంతతమ్ము ప్రణుతింతు రిలన్ * క॥ శివహరిరుద్రేశనగా। శివు లెవ్వని కుక్షి
లోనచెలువొందుచుగా। నివసించియుండు దురుయూ॥ ప్రవిమలు జ్ఞానకు గ్యూడ
నుచు భావింపదగున్ * క॥ ఆకాశతుల్యమైన్నో। యాకాశజ్యోతిర్మ నిరం

కాశంబై। యాకాశసాక్షియైనది। యాకాశంబెవ్వఁడతఁడే మాచార్యుఁడగు ✻
గీ॥ ప్రశ్న మెదుట లేకదృష్టియు నాలంబనంబు లేక మానసంబాకింత। యాలసత్వ
యు లేకననిలంబుని ల్చునే సత్త్వమునకతం బెసద్గురుండు ✻ గీ॥ ఇన్ని చెప్ప నే
లయేమనుండవని। బ్రహ్మాత్మవెఱిఁగి బ్రహ్మతత్వ। మందునిష్ఠగలిగియది శి
ష్యముఖమున। బోధసేయువాఁడె పోగురుండు ✻ వ॥ వెండియు వివిధ వేదాంత
శాస్త్రజ్ఞుండును శిష్యానుగ్రహప్రకారాభిజ్ఞుండును శిష్టాచారసంపన్నుండును
పరమేశ్వరానుగ్రహప్రసన్నుండును కామరాగాద్యనేకచిత్తవికారరహితుం
డును శమదమాదిగుణసహితుండును అహంకారమమకారరాహిత్యుండును
నిష్ప్రపంచసాహిత్యుండును దూరవిచారశీలుండును దూరీకృతదుష్టశీలుండు
ను దేహేంద్రియాద్యుపాధిబుద్ధియుక్తుండు సునిరంతరవిరక్తుండును యదృ
చ్ఛాలాభసంతుష్టుండును సకలభూతదయావిశిష్టుండును వేదోక్తకర్మానుష్ఠా
నగరిష్ఠుండును ఈశ్వరోపాసనానిష్ఠుండును యోగారూఢుండును తత్వజ్ఞాన
బోధ్యుండును సుఖసాధ్యుండును పరమశాంతుండును సజ్జనవల్లభుండును
భక్తసులభుండునైనయతఁడాచార్యుండగు నట్టియాచార్యత్వంబు బ్రాహ్మణుం
డు త్రముండగుటనతనియందే సిద్ధించియుండు వినుము ✻ శ్లో॥ భూతగ్రామము
లోనముఖ్యులు జరోద్భూతుల్ నరుల్వారిలో। చాతుర్వర్ణ్యము ముఖ్యులం
దు ద్విజులీప్సస్త్రిస్థులౌ వారిలో। శ్రోత్రియ్యేకమిరులందు బ్రాహ్మణులు సర్వా
గ్రేసరుల్ప్రోక్తులా। నాతి బ్రాహ్మణ తంచుబచ్ఛెడి ప్రపతినవ్యయుంబు సిద్ధిం
పగు ✻ గీ॥ హరిముఖోర్వుల గుటశాస్త్రాగమప్ర। మోదవాతులౌటన స్మృతము
ఖ్యములౌట। నాత్మకు దు లౌట బ్రాహ్మణులఖిలవర్ణ। ములకు నాచార్యులని
శాస్త్రములువచించు ✻ వ॥ అట్లగుటంజేసి వర్ణంబులలోనుత్తముండయిన
బ్రాహ్మణుండు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులకును మధ్యముండయిన క్షత్రి
యుండు క్షత్రియవైశ్యశూద్రులకును అధముండగు వైశ్యుండు వైశ్యశూద్రు
లకును ఆచార్యుండగు వలయు నధముండయిన శూద్రుండెవ్వరికాచా
ర్యుండు గారాదన్న నిషంబెనేకత్వంబు ...చ్చు మఱియు నాశ్రమంబులలోన

న్యాసులు సన్న్యాసవానప్రస్థగృహస్థబ్రహ్మచారులకును వానప్రస్థులువానప్ర
స్థగృహస్థబ్రహ్మచారులకును గృహస్థులు గృహస్థబ్రహ్మచారులకును బ్రహ్మచా
రులు బ్రహ్మచారులకు నాచార్యులుం గావలయు నింతియకాని యధికవర్ణా
శ్రమస్థులకు న్యూనవర్ణాశ్రమస్థులాచార్యులుంగా రావలయునైన శ్రేష్ఠులకు నిష్ఠలం
గూర్చి నమస్కారాదులొనరింపంగూడదని తెరంగున నమస్కారార్హత్వసహా
త్వంబు సిద్ధించునింక సర్వమహాంసాశ్రమం బఖిలవర్ణాశ్రమంబులవారికి నా
చార్యుండుగావచ్చు నయ్యాశ్రమంబవధూతాశ్రమంబగుట బ్రహ్మోపదేశక
గోచరుండగుచుండునని శాస్త్రప్రకారంబిదియె ప్రపంచానుకూలంబి యక ప
రమార్థంబున వర్ణాశ్రమంబులు పరిత్యజించి యథేచ్ఛాచార విహారశీలుం
డగు నవిరక్తుననుభవయోగజ్ఞానసంపన్నుండగుననఁ మహానుభావుండెవ్వడేని
యాచార్యుండుగావచ్చుగావున॥ ... ... *

శ్లో॥ గురుతత్త్వంబునకంటెను। పరమొక్కటి వేఱలేదు పరికింపంగా। గురుమూ
ర్తికంటె నధికుం। డరయంగను వేఱలేడటంచు హరుండు విధించెన్ *వ॥ అట్లగుటం
జేసి లోకంబున నొకానొకపురుషుండు సుమహోదహనదహిత గృహవిహారార్తి
క్లేశమైన దారపుత్రాదుల సంకటించుటకరుగుదెంచి తదియ్యానలదగ్ధశరీ
రుండైనారి నిత్యజించి దిక్కీతలజలపాతనంబునకు బోవు గృహస్థుచందంబున తా
పత్రయానల సంతప్తమానసుండై వైరాగ్యంబున సద్గురునిం జేరి తనమనంబు
నా*క॥ తాపత్రయమహానలం। తాపమున ననాదినుండి తప్తుడనగుచు నా। తాప
ము బాపము బాపెడు। ప్రాపెవ్వండతని శ్రీగురుబ్రహ్మతిమొనర్తు ॥ .... *

క॥ సకలచరాచరభూతా। త్మకముచిదానందమయమూర్తి త్రైలోక్యవ్యా। పక
మగు పదమెవ్వనిచే బో। ధకు డెవ్వండతని శ్రీగురుదండమొనర్తు *గీ॥ శిష్య
సంచారణవిశేష కార్య। వినయామైదివ్యమంగళవిగ్రహమున। నవతరించినయ
చ్యుతానందు జేస। మధుకాడగ్గురవు కేనమస్కరింతు *గీ॥ మద్గురుండు జగ
చ్ఛేష జగద్గురుండు। మత్పతియు నేక లోకసమూజపతియు। హాత్ముడయ్యచరా
చిభూతాత్ముడగుచు। నలయునెవ్వండతని శ్రీనమస్కరింతు *గీ॥ ఘన చిదా

నందనానందకరుఁ బ్రసన్ను। జ్ఞానరూపునదాత సుజ్ఞానయుక్తు। యోగిరాట్టు
త్త్వదుర్భవరోగవైద్యు। సద్గురుస్వామి నెన్నినమస్కరింతు॥ వ॥ అని యిట్లు స్తో
త్రించి॥ క॥ కరపదజానుయుగంబుల। శిరమున వచనమున కనుల చేతోగతులన్॥
ఉరమున ప్రణుతి యొనర్చుట। లరయఁగ సాష్టాంగనతి యని చెప్పఁబడున్॥
వ॥ అట్లగుటం జేసి యిట్లు సాష్టాంగదండప్రణామంబు లొనరించి సద్గు
రువ సన్నిధానంబున ద్వాదశవత్సరంబులు నివసించి సేవింపుచుండవలయు నది య
ట్లు॥ గీ॥ గురుఁడు విష్ణుఁడయిన గురిశేషుఁడును బ్రహ్మ। వేరియగు వసిష్ఠు విభుఁడు
శ్రుడగుచు। కరుణఁ జూడకున్న గాపాడఁ డీశుఁడు। బ్రహ్మముఖ్యులైన గాదె
చూరమగుట॥ అట్లుగావున॥ క॥ ఆచార్యుఁ డొప్పకుండెడి। ఆచారము
లొందరాదు అన్యమతములాలోచించి యొగ్గి స్వగతప్రాచుర్యము నొప్పరా
దు భక్తునకలుకన్॥ క॥ దూషింపరాదు గురులు। దూషింపఁగ వినఁగరాదు
దోషంబులను ద్వేషింపరాదు ఎడబడి। భాషింపఁగరాదు గురుని భక్తుఁడైనవా
డున్॥ మ॥ నరమాత్రుండని జూడరాదు కుమతిన్ వైచ్యుఁడని గారాదు సం। శాస్త్ర
కార్యంబులు సేయరాదు మదిలో గర్వింపఁగారాదు దు। ష్కారము లెంచి బలికిం
పరాదతని యాజ్ఞల్ మీరఁగా రాదు మత్సరముల్ బట్టఁగరాదు సద్గురుఁడు నైశ్వ
ర్యభ్రష్టుఁడై యుండినన్॥ ఉ॥ నేరము లుండ వేసి కడు నింద యొనర్పఁగరాదు లావ
హింపరాదు కారములు తాననేకింత యుపకారము సేయఁగరాదు వంచనన్। గౌరవమా
ర్గ్రవల్లులకెల్ల వారలు బల్కరాదు కన్నెని। స్వైరము సేయరాదు భువి సద్గురు
నాథుని పైని శిష్యకున్॥ సీ॥ గురుఁ డేగుదెంచిన గూర్చుండఁగారాదు గూర్చుం
డ నయడబాసి యుండరాదు। పనులాజ్ఞ జేసిన పరిహరింపఁగరాదు సేయవద్దని
పనుల్ సేయరాదు। బోధింపవిడనాడి పోరాదు బోధింపఁబడకున్న నిష్ఠురింప
పరాదు। దయ ననుగ్రహమివ్వ తడవు సేయఁగరాదు తనవైపు తర్కింపఁగరాదు।
ఒంటిశయ్యాసనంబున నుండరాదు। స్నానభోజనములు మానుపసలుపరాదు।
వినయభయభక్తులెడలోనరింపరాదు। గురుని సేవించు పరమభక్తునకు వత్స॥
గీ॥ గురుఁడు సాక్షాద్దైవపరతత్త్వము సుగాంతి। నాశ్రయించిన నరుఁడు మోక్షమొందు

నిను ముక్తియు నింగిమావె రాజరులు। బ్రహ్మఋషులు మోక్షపదవిగను
టు* ఉ॥ ఎచ్చటసద్గురుండు వసియించి సుఖంబున వెల్గుచుండు దా। నచ్చట కా
శిగంగయు ప్రయాగ గయాదులు విశ్వనాయకుం। డచ్చట వారిజాక్ష పరసుల
చ్చట నేయమునా సరస్వతుల్। అచ్చట సర్వతీర్థములు నచ్చట దేవతలొప్పు
చుండెడున్॥ అట్లుగావున* క॥ గురుపదములు సేవింపుము। గురువాక్యము
నమ్ముకొనుము గురుమతిగొనుచున్। గురుమంత్రము జపియింపుము। గురుసన్ని
ధినుండవలయు గురుభక్తుండున్* క॥ అజ్ఞానమూలనాశన। ముజ్జననమరణక
ర్మహరణంబగునా। త్మజ్ఞాన గురుపదాంబువు। లాజ్ఞానార్థమయి గ్రోలనర్హము వై
యుండున్* గీ॥ గురుపదాంబుజంబు గొని యభిషేకంబు జేసి సజ్జలంబు శిర
మునందు జల్లుకొనుచు గ్రోలుసద్భక్త ఖిలతీర్థములు గ్రుంకు ఫలము తా నెపొం
దు* క॥ గురుపదసందర్శనమును। గురుపదజలపానమును గురుపదపూజ
న్గురుపదవినతులు త్రిజగ। ద్గురుపదసంప్రాప్తియగును గురుభక్తునకున్* సీ॥ ఆ
చార్యపాదపద్మార్చనంబె జగదాచార్య పాద పద్మార్చనంబు। దేశికమం
త్రోపదేశమే వైకుంఠ దేశికమంత్రోపదేశికంబు। గురుసుప్రసాదానుకూలనం
బే బ్రహ్మ గురుసుప్రసాదానుకూలనంబు। సద్గురునామసంస్మరణంబె బుధహృ
ల్లసద్గురునామసంస్మరణతతియు। గురుసమాతత్త్వభావనాపరత దేవ। గురుత
మాతత్త్వభావనాపరతయగుట। గురుతరంబైన మోక్షంబుకొదువవదు నె। గు
రువరుని జేరియున్న భక్తునికిదల* వ॥ అట్లగుటం జేసి గురుశుశ్రూషా చరణం
బావశ్యకంబు వినుము* క॥ శుశ్రూషయనచతుర్విధ। శుశ్రూషలు గలవు స్థాన
శుశ్రూషతనూ। శుశ్రూష భావరూపక। శుశ్రూష నిరంతరాత్మ శుశ్రూషయన
న్* అందు* గీ॥ స్థాన శుశ్రూషయని జాచార్యవరుల। కున్న గృహములు
క్షేత్రంబులు వనంబు। లాదిగాగల్గిన వియ్యెన్ననవరతము। బ్రోది సేయుచు వ
రయుచు బ్రోవుటొప్పు* క॥ తనుశుశ్రూషయనం గురు। తనువునకిష్టంబుగాను
తగినటుపృం। గన మాతిథ్యము మొదలుగ। గలయుపచారములొనర్పగను గా
వుటొప్పు* గీ॥ భావశుశ్రూషయన నిజభావమునను। తల్లి యనుచు దండ్రి యను

జాతదైవ మీడు । గడయు నాచార్యవరులని విడువ కెపుడు । గోరి భావించుట
యునొప్పు కుటిలంబు డిగి* గీ॥ అన్నశుకయోగి యానవినుమరసి గురువు। లేక గోరి
నమదిలోన నెఱిగి భక్తి। దనరన వియల్లనుడుగక మును వెతెచ్చి। వారికను కూల
మొందింపవలయు టొప్పు* యని చెప్పి మరియు నిట్లనియె * క ॥ కలకొద్దినమ
ర్పింపగ। వలయును గురుడిచ్ఛయించు సుపులెల్లన్ । జలమున్న కొద్దిగురున
కు। సలుపంగావలయు సేవసద్భక్తింబున్ * క ॥ పలుమాటలేల గురునకు। దల
చిన దేహార్థ ప్రాణ తరుణీతనయా। దుల నెల్లసమర్పింగ। వలయును గురుభ
క్తైన వానికి భక్తిన్ * క॥ వినినం గురుమాహాత్మ్యమె । వినవలెకన్నొనిన గురునిప
గ్రహమే క। న్నొవలె మేన్ ధరించి। నగురుపదధూళి మేన్ ధరియింపదగున్ ॥
గీ॥ అనుభవించిన గురుని మహాప్రసాద। మనుభవింపగవలయును మూర్కొనిన గు
రుని। పూజ జేసిన నిర్మాల్యపుంపతతులు । మూర్కొనగవలయు నెవ్వదినంద
ములోడ* ... ... *

క ॥ పఠియించిన గురుమంత్రమె । పఠియింపగవలయు పెక్కువరుస
లనెపుడున్। రచియించిన గురుసేవను। రచియింపగవలయు పగలురాత్రులు భ
క్తిన్ * గీ॥ నడువ గురు ప్రదక్షిణంబుగా నడువంగ। వలయు తలపగురుని వాక్య
ములుదలంపవలయు నిశ్చయించు సద్గురుడెపు। శ్వేశుడంచు నిశ్చయింపవలయు॥
క॥ స్నానము సంధ్యయు జపమును। ధ్యానము దానంబు దేవతార్చనమాత్మ। జ్ఞా
నము మోక్షము మొదలగు। నానిఖిలంబెల్ల గురుడె యనికనవలయున్ * క॥ గు
రు భార్యను గురుపుత్రులు। గురుసుతలం గురుని సఖుల గురుబాంధవులన్ । గురు
వుల జూచిన యట్లనె। గురుభావము జూడవలయు గురుతరభక్తిన్ * వ॥ ఇవ్విధం
బున గురుశుశ్రూషలాచరించు పరమభక్తునకు సద్గురుండాత్మజ్ఞానంబు పదే
శించుదాననే మోక్షంబు వడయునట్లుగావున సద్గురూపదేశపూర్వ జ్ఞానంబె
మోక్షమునకు ముఖ్యసాధనంబని చెప్పిన మునీంద్రునకు నమ్మునికుమారచం
ద్రుండిట్లనియె * క॥ కర్మమువలన నె మోక్షం। బర్మిలి సిద్ధించుననుచు నాగమవే
త్తల్ । మార్మి నెఱిగింపగని। ష్కర్మజ్ఞానమది యేల కావలె చెపుమా * వ ॥ అనిన

పాత్యవలెనుండిట్లనిన* గీ॥ అజ్ఞానమునశియింపక। ప్రజ్ఞానంబొకటి తనదు
ప్రాపించదయ్యా। ప్రజ్ఞానము లేకున్నను। ప్రజ్ఞాకరము ముక్తి జెందబడదు ధరి
త్రిన* గీ॥ కర్మమజ్ఞాననాశని గాదు మరియు। జ్ఞానికభివృద్ధి జేయుచు దగిలియుం
డు నంధకారంబున నణవక నంధకార। మునకు నభివృద్ధి జేయు మబ్బులను బోలి*
గీ॥ అని శుకుడు కర్మమజ్ఞానమును నెంచి। సార్థము నుచేర్వ జాలకున్న। నరున
కెట్లు కర్మమునైన హి సంసిద్ధి। యనుచు జెప్పె గృష్ణుడానతిస్మ * క॥ అనవుడు కృ
ష్ణుడె వ్యాసా। యనుడు శుకుకర్మైక దేశమవని న్యోక్షం। బునకది యొక గ్రమసాధ
న। మనవినబడు దానికథ నా విదితమ్ముట్లనిన * క॥ శుక వినుము వనీతలమున। సక
లాగమనిగమశాస్త్ర సముదయములతో। కృవైదిక కర్మములని। ప్రకటమ్ముగ నై
యుండు రెండు భాగములగుచున్* గీ॥ అందులోనగమైన కృష్యాదికర్మములు
గదా లౌకికములవి మొదలు జీవ। నంబునకు నెల్లబలు సాధనంబులగుచు। నుండు
మోక్షంబు దాన నెట్లొందగలుగు* గీ॥ కడమనగము వైదికంబది నిత్యనై। మి
త్తికముల నాగ మేలు కామ్య। మనగ కను నిషిద్ధమనగ ప్రాయశ్చిత్తమనగ నైదు
తెరగులయ్యెనందు* క॥ జ్యోతిష్టోమము మొదలుగ। కౌతుకముగ జేయు కామ్య
కర్మంబుల చే। నే తెంచు సుస్వర్గాదిక। మే తెరగున దాన మోక్షమిల సిద్ధించున్*
క॥ మరి బ్రహ్మహత్య మొదలుగ। కర మొనరించెడి నిషిద్ధకర్మంబులు దు। స్తరరౌ
రవాదినరకా। కరములు నవి యెట్లు పరమగతి చేకూర్చున్* గీ॥ ప్రత్యవాయ
ములను బాపు ప్రాయశ్చిత్త। కర్మ మమర జేసి కర్మకర్త। నఖిలకర్మములను నధికారి
గావించు। గాన దానను గతి గలుగు నెట్లు॥ ... ...*
గీ॥ అట్టి వేదవెరగు లైదియు వ్వ వైదిక। కర్మములను మూడు కడకు బట్టి। నిలిచెని
ట్టుకొందు వనిత్యనైమిత్తిక। కర్మములును రెండు గలవు వినుము* గీ॥ స్నానసం
ధ్యాజపహోమోపాసనామరార్చనాతిథిసమర్చనస్మరణములు నిత్యకర్మములు నావె
నైమిత్తికంబులై। కర్మములు హవ్యకవ్యాదికంబుల నఘ* గీ॥ నియతవిధులని
ట్టి నిత్యనైమిత్తిక। కర్మ తతులు ముక్తికరములనిన। సాత్వికములు రాజసములు
తామసములతో। ననగ నవియు త్రివిధమయ్యెనందు* ... ... *

కామ్యపరతంత్ర మహాకర్మములు సేయుచు రెండుజన్మమారణసుఖదుః। ఖములం బొందించుట మోక్షమునకు సాధనములుగావు ఫలరహితముగ ✱ గీ॥ కర్మము త్రికరణంబులు గలసి చేసిన తత్త్వగుణక వైనకర్మకోటిచిత్త। శుద్ధిపూర్వకముగ సుగతికి గ్రమసాధనంబటంచు నాగమంబు దెలుపు ✱ వ॥ ఈదిరెట్లనిన నిట్లు త్రికరణపూర్వకంబుగా నొనర్చిన సాత్త్వికకర్మంబువలన చిత్తశుద్ధియును చిత్తశుద్ధివలన ననిత్యానిత్యవస్తువివేకంబును నిత్యానిత్యవస్తువివేకంబువలన నిహాముత్రార్థఫలభోగవిరాగంబును ఇహాముత్రార్థఫలభోగవిరాగంబువలన శమాదిషట్కసంపత్తియును శమాదిషట్కసంపత్తివలన ముముక్షుత్వంబును ముముక్షుత్వంబువలన శ్రవణంబును శ్రవణంబువలన మననంబును మననంబువలన నిదిధ్యాసనంబును నిదిధ్యాసనంబువలన నాత్మజ్ఞానంబు నాత్మజ్ఞానంబువలన మోక్షంబును కర్మైకదేశంబిట్లు క్రమసాధనంబదియగుచుంగాక ✱ ఉ॥ చేసిన కర్మమెల్లజడ జేసి మదిన్ఫలబుద్ధిలేక లో। చేసిన వాక్తనూమనములక్ష్మీపరమేశ్వరార్పితంబుగా। జేసిన మోక్షదంబని వచింతురు సజ్జనులైనట్లుగా। జేసిన చిత్తశుద్ధికవిశేషకరంబగుగాని ముఖ్యమే ✱ క॥ కావున నాత్మజ్ఞానము। కైవల్యప్రాప్తికేక కారణమనుచున్। యావిప్రవరా నిజమిది। దానిని తత్త్వము మరల దగనిట్లనియెన్ ✱ క॥ జలపూర్వోత్తమపోసన। వలన నెక్కుడదనుచు వేదవాక్యములెలన్। దెలుపగ నాత్మజ్ఞానం। బలవడ జేయుననను నేమి యానతియావే ✱ వ॥ అనిన నమ్మునివరుండిట్లనియె ✱ క॥ ధరణి నుపాసనకర్మము। కరణిద్ధలచిన క్రమాధికారము నమరు। పరిశుద్ధికి కారణమ్మని। యరసియుపాసింతురెవ్వరదినుదినంకన్ ✱ క॥ మొదలధికారి యుపాసనరు। తదయి దెవ్వైదైవమనిరుగ్రమగుదైవములన్। మదినమ్మి భక్తియుక్తులు। గదిసియుపాసించుచుండుకొరికోదలిపెన్॥ గీ॥ అట్టి క్షుద్రదేవతానుగ్రహంబును। గలిగి కొంత సమధికారి యగుచు। పొలుపుదలిసి మరియుపురవైష్ణవములనుపా। సించుచుండు నంత దెంపు మెరసి ✱ ఉ॥ ఆపుర దైవసన్నిధి తద చూడ్కి నెకింతదృఢాధికారితామై। ... పరమేశుభావ్యా ... త్తారవిహూచక లోపహృచ్ఛిల ... మైనవిగ్రహ నిరూపణమొంది తదీయా

శక్తియే ప్రాపని నమ్మి యెల్లప్పుడు నుపాసన సేయుచునుండు నంతట ✻ గీ॥ ఇట్టి
లో.. మృచ్ఛిలాత్మక విగ్రహ । వ్యక్తి విగ్రహంబు నడసినంత । తదధికారి యను
గుచు తదపరారాధనముల । జేగడు యుపాస్తి సేయుచుండు ✻ క॥ ఆయపరాదేశ్వ
రకరుణాయత్తమతి యగుచునంతనధికారము పెం । పై యొప్ప హరిహరాదుల ।
నే జడలయుపాస్తి సేయ నెంచ వహించుచు ✻ చ॥ హరవిరించి విష్ణుమూర్తుల
కటాక్షముచే నధికారి యైనదా । పురుషుఁడు నుపాస్తి సేయు నది పూనిన యంత
మహాధికారమే । పరమహిరణ్యగర్భుని నుపాసన సేయునదాని చేయదిగ ।
యరవధికారమొంది పరమేశు నుపాసన సేయునంతట ✻ క॥ పరమేశ్వరప్ర
పాద స్ఫురణమున మహాధికారపూర్ణుండై తత్పరమబ్రహ్మోపాసన । పరుడ
గున దిపరమమోక్షపదమై యొప్పు ✻ వ॥ అట్లుగావున ✻ క॥ ఈరీతి నుపాస
నమధికారికిఁ జిత్తశుద్ధికరమగును । సాకారవశంబున ముక్తికి । కారణమను
గాని ముఖ్య కారణమగునే ✻ వ॥ అదియునుంగాక వెండియు నయ్యుపాసన బా
హ్యాభ్యంతరంబుల రెండు తెరంగులై యున్నది యెట్లనినం బురుషుండు మొద
లు కృతస్నానుండై సంధ్యావందనం బాచరించి దేవర్షి పితృతర్పణంబులొన
రించి గురుమంత్రంబు జపియించి యౌపాసనంబు జేసి చేలాజినకుశోత్తరంబుగా
పద్మాసనంబున గూర్చుండి తనకెదురుగా దివ్యమంగళ విగ్రహంబు నిలిపి దనపు
రోభాగంబున కలశంబిడి వామభాగంబున గంధపుష్పాదుల నుంచి దక్షిణభా
గంబున నర్ఘ్య పాద్యమధుపర్కాచమన ప్రదాన యోగ్యంబులగు చతుష్పా
త్రంబుల నునిచి మధ్యభాగంబున నొక్క మహాపాత్రంబున సాలగ్రామ శిలాధి
కంబు నుంచి ప్రతిష్ఠించి ఘంటానినాదపూర్వకంబుగా సంకల్పించి నిజహృదంబు
కమలకర్ణికామధ్యంబున బ్రకాశించు జీవకళారూపంబు నా శిలాప్రతిమా
దుల యందావాహనంబు జేసి పురుషసూక్తప్రకారంబున నర్ఘ్యపాద్యాదు
లొసంగి యభిషేకంబు జేసి దివ్యవస్త్రాభరణభూషితుం గావించి గంధపుష్పా
క్షతలం బూజించి ధూపదీపనైవేద్యతాంబూల నీరాజనాది వివిధో
పచారంబులొనరించి ప్రదక్షిణనమస్కార స్తోత్ర నృత్యగీత వాద్యాది విశేషం
బులనకలోత్సవంబులు సలిపి యాత్మారోపణంబు సేయుచు నుపాసింపుట బా

ధ్యానోపాసనక్రమం బెట్టిదనిన నాంతరంబున హృదయపుండరీకమధ్యంబున నాది
వ్యమంగళవిగ్రహంబును ధ్యానంబు జేసి మానసోపవృత్తిచేత పూర్వోక్తల
క్షణలక్షితంబుగా నర్ఘ్యపాద్యాదివిధిక్రమంబున స్నానంబు చేయించి పీ
తాంబరంబు లవరించి మణిఖచితకనకమంజీరకటిసూత్రాంగుళీయకకటకశ్రే
యూరహారకుండలకిరీటాదినానావిధభూషణంబుల లంకరించి తక్కిన యుప
చారంబులన్నియు యథాక్రమంబునం జేసి నిరీక్షింపుచు జయమహానుభావ జ
య పుండరీకాక్ష జయ విశ్వతోముఖ జయ పురాణపురుష యని స్తుతియింపుచు
నుపాసింపుట యాంతరోపాసనాక్రమం బిట్టిబాహ్యాభ్యంతరోపాసనలు చి
త్తశుద్ధిపూర్వకంబుగా నాత్మజ్ఞానంబునకు సాధనంబులుగాని మోక్షంబునకు
ముఖ్యసాధనంబులు గావని జెప్పిన వేదవ్యాసునకు వైయాసి యిట్లనియె ✻ క॥
కలియుగమున సంస్మరణము। వలననె మోక్షంబు వడయవచ్చునటంచు। ద్దలు
జెప్పుదు రది యొక। టలవడి ంజాల దేవ రామృతరశ్మికిన్ ✻ క॥ అనిమరియు
రణిసుతుం డి।ట్లను సంస్మరణమున ముక్తి యలవడకున్నన్। మును బేర్కొ నిస్స్మృ
తులేక। దినిస్మరణాన్ముక్తి యని విధించెను చెప్పుమా ✻ వ॥ అనిన యమ్మునిసత్త
ముండు స్మరణంబు నామస్మరణంబు రూపస్మరణంబు స్వరూపస్మరణంబు నన
మూడు దెరంగులై యుండు నవి వేర్వేర వివరించెద నాకర్ణింపుము ✻ క॥
రామహరికృష్ణకేశవ। దామోదరవాసుదేవధరణీశ్వరరం। ధామ యని సంస్మ
రించుట। నామస్మరణమని గడు వినంబడు స్మృతులన్ ✻ క॥ హృదయాంబుజమ
ధ్యంబున। విదితంబై యొప్పు నగుణవిగ్రహమును నె। మ్మది సంస్మరించి చూచుట।
నది రూపస్మరణమని చింతురు బుధులున్ ✻ గీ॥ అజుడ వ్యయుం డనజ్ఞానధీము
న।శ్చుతు రాదితను విలక్షణుండ। నతురుండ పరుడ నిస్మరించు స్వరూప।స్మరణ
మటంచు బలుకు శ్రుతులు ✻ వ॥ ఇట్లు జెప్పంబడిన త్రివిధస్మరణంబులలో నామ
రూపస్మరణంబులు చిత్తశుద్ధికారణంబులు తక్కిన స్వరూపస్మరణం బాత్మజ్ఞానం
బగుట మోక్షంబునకు ముఖ్యసాధనంబని చెప్పగ బాదరాయణునకు బ్బాద
రాయణి యిట్లనియె ✻ క॥ యోగము మోక్షప్రదమని। యోగులు జెప్పుదురు

దాసనుహృతమహీమా। యోగమునొందు టెట్లు। యోగ్యగతిఁ దెలియంగవల
సియున్నది సెప్పుమా ॥ వ॥ అనిన శుకరాజేంద్రుఁ డిట్లని చెప్పె ॥ క॥ యోగము చే
తోమలినవి। యోగము నొందింపఁగ నగు మోక్షము హేమ। భోగింపఁగా
నిది శ్రీ। యోగతికిది హేతువగుట యొప్పకృత్యము ॥ వ॥ ఇది యెట్టిదన
యోగంబభ్యాసయోగంబు జ్ఞానయోగంబు ద్వివిధంబై యొప్పు నందభ్యా
సయోగంబు యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణస
మాధులని యెడి యష్టాంగంబుల విలసిల్లు తత్ప్రకారం బెఱింగించెద క్రమంబున వి
నుమని యిట్లనియె ॥ గీ॥ యమము హింస యొనంగ సత్యంబు నంగ। నాస్తే
యమన బ్రహ్మచర్యమనగ। కనరనపరిగ్రహంబన రాజ్ఞి నైదు। దెరఁగులై యుం
డు భేదము లెఱిఁగి తెలియుమానీ ॥ క॥ సవనవ్యతిరిక్తములు। సర్వవ్యర్థప్రజీవహింసల
లవశ సేయంగ వలెఁ డిసడవడి విడుచుట। లవనినహింస యని బుధులందురు సు
మతీ ॥ గీ॥ యిట్లు హింసావ్రతస్థితి నెసగుమునిని। సన్నిధిని సంచరించెడు సకలసత్త్వ
ము। గోమృగవ్యాఘ్రముఖజంతుకోటు లెనసి। యుండు నన్యోన్యవైరంబులుడిగి
వత్స ॥ క॥ సత్యవ్యతిరిక్తములగు। తీర్థపుబ్రాహ్మణాధిక్షేపంకర। యథార్థము
సత్యములౌ డెడి। వ్యర్థపుపింకెద లేమియగు సత్యంబు ॥ గీ॥ యిట్లు సత్య
వ్రతంబున నెసనినమున్న। పరమపుణ్యంబు ఫలుకక ఫలించెనని। తృణము మేరు
పు మేరు వృత్తృణము గాఁగ। కొకువ లేమి యనఁ దనికిఁ దొఁకు నవదు నె ॥ క॥ పరుల
ధనము యామారిన। తరిగను గొనియపహరింపదలఁప కన డెలో। మఱియు కలో
కము గన్న। ట్లరయుటల స్తేయమందు రార్యులు పుడమిన్ ॥ క॥ నిక్షేపము లుం
డ ప్రత్యక్షము గా గానుపింపననశము చేనం। దీక్షింపకుండు నిట్లు। య్యాక్షీణా
స్తేయసిద్ధి యొలవడు ఘనుడున్ ॥ ... ... *
సీ॥ సతులున్న చోటికి జని విలోకించుట సతుల పై సోకెడి జాడగనుట। సతులతో
జతగూడి సఖ్యంబు సేయుట సతుల పన్నాకల కెచ్చుటకు వచ్చుట। సతులతో నొంట
రి సమ గోష్ఠి సేయుట సతుల గూడి కోరికల నడలకుంటు। సతులు వశ్యంబగు సా
ధనస్థితి యుంట సతుల తో రతి క్రేళి సల్పు ప్రచ్చుంట। ఇవ్వి మైథునంబులని చెప్పబడు

గా। స్త్రీమైథునజాలంబునఁ క్తిఁ బరిహరించియుంట బ్రహ్మచర్యంబని। యాంప
రాద్యవస్థ లఘుచరిత॥ ... ... *

గీ॥ బ్రహ్మచర్యనిష్ఠుఁ బూనిన మానవుండు। ఖాదివిధజన్మాంతరలరుగుఁ దెంచి। తమ్ము
గూడి సంతులతనివిభాంతు టంచు। వేడుకొని వారిజూడకుండు * గీ॥ దాన
పూర్వకంబుగా నెవ్వరేమైన। నొసఁగ సంగ్రహించకునికి పత్త్య్రు। తముఁగ శిష్యు
లొసఁగు ద్రవ్యంబు గొనకుటయా। సంఘుతదపరిగ్రహంబు వత్స॥ ... *

ఉ॥ ఈపరిగ్రహవ్రతము నెందివహించ నపుణ్యు జేరియా। లోయ ఖగర్భ
సూక్ష్ములలితా తోసాతిజేసిప్రీతితో। మీయపరిగ్రహంబుతికి మెచ్చితిమిం
కమదీయ్య లోకని। కభోగముల్ రమ్ము నివేడినజూడకుండెదః॥
వ॥ అట్లు యాపుంబునుయామంబు వడసినప్రకారంబెరుంగించి వెండియు నియ
మంబు వినుమని యిట్లనియె॥ గీ॥ నశౌచంబు తపము స్వాధ్యాయమాత్మతో
షణంబి ప్రాచుర్యతోడని సుమ। మైదు దెరగుల విలసిల్లు నందు శౌచ।
మరయ బాహ్యాభ్యంతరద్వయము వినుము * క॥ మృజ్జలములవిధి స్నా
ని। మజ్జనమున బాహ్యమింతయు పరాగాదుల్। మృజ్జలముగాని చిజ్జల। మజ్జన
మాంతరమటంచుఁ దిగనఁ గొనుమి * క॥ తపమనకృచ్ఛ్రాదులచే। వపువును
శోషింపఁజేయ వలచుట మరియుఁ। తపము మితహారంబుల। నిపుణత మదమ
త్సరము లనిరసించుటయుఁ * గీ॥ మరియు స్వాధ్యాయమూలమంత్రపఠ
న। మది విచారింపవాచికమానసములు। వనియు మానసికంబనియనఘ మూ
డు। తెరగునైయుండు తెలిపెద తెలియ వినుము * క॥ ఒరులు వినఁ గొనుట వాచిక
మొరులు వినకయుండఁ గొనుటయును పాంశువన। రశమున గొనిన దిపం।
స్మరియించుట మానసికము స్వాధ్యాయము * గీ॥ అందువాచికజపమునకధి
కతరము। పాంశుజపమయ్యు పాంశుజపమునకధికతరము మానసికజపము గు
డు నికధికతరము లేదని తెలియుము మోక్షకర్మనిరత * క॥ ఏవేళ నేమి గలిగిన। నావే
శకునదిరొ వాలు నిమదిమోదం। చార్చవింపుచుండుట। సూ వేసంతోష
దాంకృష్ణుని పశ్చాత్కిరణంబులక్షి పకరణంబులుంగాగ ప్రాణం

బులుపచారభటులుగాఁగ। గంగాప్రముఖనాడికలు జలంబులుగాఁగ షట్కమ
లములు పుష్పములుగాఁగ। జఠరాగ్ని హోత్రముజ్జ్వలధూపముంగాఁగ పటు
దీపకళలు దీపంబులుగాఁగ। నంది నందంబు నైవేద్యముంగాఁగ రవిశశి జ్యో
తులారతులుగాఁగ। నంగదేవాలయమున సహస్రకమల। పీఠమున శాంతి జన
కజోపేడగుచు। జలగుపఁగ త్మారాముని రింపుచుంట। తత్త్వవిదులీశ్వర
ప్రణిధానమందు*వ॥ ఇదిసాధనప్రారంభింకనాసనంబులు చతురుత్తరా
శీత్యాసనంబులుగలవందు స్వస్తికాసన గోముఖాసన పద్మాసన వీరాసన సిం
హాసన మయూరాసన కుక్కుటాసన భద్రాసన కూర్మాసన సిద్ధాసనం
బులను దశవిధాసనంబులు ముఖ్యంబులవి యట్లనిన నాకర్ణింపుము*గీ॥ కొర
లెత రెండుపిక్కలతొడలనడుమ। నుభయపాదంబులను నిచి కాయ।
మున్నతము జేసి నిక్కి కూర్చుండవలయు। స్వస్తికాసనమనబడు జగతిలోన*
గీ॥ వామదక్షిణపృష్ఠపార్శ్వములయందు। నలరుచున్నట్టి యంఘ్రులనం
గుళములు। గూడనిడియున్న నదియును గోముఖాసనంబన బడు యోగిజనంబు
మెచ్చ॥గీ॥ యెడమతొడమీదకుడికాలు యెడమకాలు। కుడితొడమీదనుంచి తత్స్ప
దాంగుష్ఠములను। పశ్చిమవిధి గ్రహించిన జెట్టి యురము। నందు చుబుకంబు ని
డుట పద్మాసనంబు*క॥ ఒకయూరువునందొకపద। మొకపదమున నొక్క
యూరువుని శరీరం। బొకచక్కి నిలువనది యో। శుకవీరాసనమటంచు జూ
డంబడియెఁ*గీ॥ వరుసనంఘ్రుల ధరోరు పార్శ్వములగుల్ఫ। యుగము సవ్యా
పసవ్యమై యుండనిడి భుజంగుళంబులు మోకాళ్ల జూపి నిక్క। వైవివృత్తా
స్యుడగుట సింహాసనంబు*క॥ ఉరతలములు భువినిడి। కూర్పరయుగమున నా
భి గూడ ఘటించినమునం బరవీధిని నత్తుఁగతి। కొరయుచునుంటయె గా మ
యూరాసనము*గీ॥ కోరి పద్మాసనంబున గూడబెట్టి। నట్టిజానూరుమధ్య
ములందుకరము। లునిచి భువిమోపి తనువు మిన్నొరయ నిలుప। కుక్కుటాసన
మనబడు గుణగణాఢ్య*గీ॥ ఘనతనంఘ్రి ధ్వజపార్శ్వయుగ్మమున ధాయ।
రెండుగుల్ఫంబులు నిచియూ రెండు పార్శ్వ। చరణములచేత పీడించి చలన

పిరపి। తాత్మ డైయుంటలిదియె భద్రాసనంబు॥గీ॥ కటికాలోత్తరగుల్ఫ ము
ల్బంట గూర్చి। గూదశూలవశగానోనగూడనశ్వ।.సిం బంధించినిశ్చలత స్వ
త్తి। నుండఘూర్మాసనంబననొప్పుసుమతీ॥ గీ॥ యూని వామ్యశ్వలంబున మో
క్షీవొక్క। పాదమూలంబు మేఢ్రంబుపైనినొక్క పదముపుటిబుంచిభూ మిమ
ధ్యపదముజూడ।నవనిపిద్ధాసనంబనియండురనఘు॥వ॥ ఇట్లు వివరించి చెప్పిన
దశవిధాసనంబులలో సిద్ధపద్మభద్రాసనంబులు ఉత్తమంబులు వీనిలో సిద్ధప
ద్మాసనంబులక్యుత్తమంబులందుసిద్ధాసనంబు గృహస్థులకు తక్కుంగు పద్మ
ద్మాసనంబుగృహస్థాశ్రమానుసారులకును యోగ్యంబని జెప్పుదురట్లుగుటం జే
సిలోకంబున యోగాభ్యాసత్పరుండైనపురుషుండమశకవ్యాఘ్రపశుపతిప్ప్మగ
సర్పవృశ్చికపాతుకమశకాదిజంతుసంచారవిరహితంబును నిర్జనంబునైనదిశం
బును వితతంబును వివిక్తంబును సుఘటంబును సమంబునగనునొక్క యే
కాంతప్రదేశంబునకు శాజినచేలనిర్మితంబయిన సుఖాసనంబునఘూర్వోక్తల
క్షణలక్షితాసనంబులలో నొక్క యభీష్టాసనంబున సుఖంబుండి
యనంబులకాలిపి యోగాభ్యాసంబు సేయందగు నిదియాసనక్రమంబింక
ప్రాణాయామంబు ప్రాకృతంబును వైకృతంబును కేవలకుంభకంబునని త్రివి
ధంబగు నందు ప్రాకృతంబుమంత్రయోగంబు వైకృతంబుల యుయోగం
బు కేవలకుంభకంబుహఠయోగంబగుటనిట్లు ప్రకారంబు తెలియుండెప్పెదనాక
ర్ణింపుము॥గీ॥ అనిశమున్ స్వభావమున తమైనట్టి రేచకప్రకారకుంభకక్ర
మము చేత। హంసమిరువదియొక్కవేలారుకునూరులు। గాజపించుట మంత్ర
యోగంబువస్సు॥సీ॥ సంతతాభ్యస్తరేచకపూరకత్రయునికోర్ధ్వగ్రహా
రంబుచేత। ప్రాణంబునందున పానంబపానంబునందు ప్రాణంబు హార్ష్నిశం
బు। లయముగానుంచుటలయయోగపు నెరవు ఠిమునాభ్యాసమ్మెరి
బూని। మూలంబు భేదించిమూలబంధోర్ధ్వ బంధులంకర బంధపూర్వ।
కముగ రేచకపూరకగతుల డిగి। ప్రాణముననుంచు రేయుబగలు నొక్క।
పగిదికుంభించి సుస్థిరభావుడగుచు। నలరుచుండుటహఠయోగమలఘుచరిత॥

*వ॥ యిట్లు ప్రథమంబునఁ బ్రాణాయామం బభ్యసింపవలయు వెండియుఁ బ్రత్యాహా
రంబు వినుమని యిట్లనియె *గీ॥ కూర్మ మవయవములఁ గుదియించు గతిని | య
ముఁడు సకలేంద్రియములు మరలిచి | యాత్మ యందు నిలుపుట ప్రత్యాహార | మని
వచింతు రార్యులు మహాత్మ *॥ ఇది యునుం గాక *క॥ ఫలలమును జూపి డేగ
ల | నలవరిచిన యట్టు లింద్రియమ్ములఁ బలచి | తక్కిన పలు బాధ జూపి మలపుట | యిల
ప్రత్యాహారము నివచింతురు ఘనులు *వ॥ ఈ ప్రత్యాహార లక్షణ మెరింగించి
వెండియు ధ్యానంబు సగుణ నిర్గుణ భేదంబున ద్వివిధంబు నదియట్లని చెప్పెద
వినుమని యిట్లని యె *క॥ మాసనకమలము నందును | శ్రీ రామ గుణనిమూర్తిఁ
చింతింపు చలో | ధ్యానము సీతా సగుణ | ధ్యానం బనియండ్రు సుజనులు మల
వివేకా *సీ॥ కమలాసనస్థుఁడై కాయంబు నిక్కించి కరము లూరులఁ జేర్చి కనులు
మూసి | దేహేంద్రియ ప్రాణధీ మనాదికమెల్ల దృశ్యమే గాను తద్దృక్కు నేను |
దృశ్యమే గాను తద్దృక్కు నేననువృత్తి దృశ్యంబుగాఁ దద్దృక్కు నేన | యని విజా
తి ప్రత్యయ వృత్తిగా సజాతి ప్రత్యయ ప్రవృత్తి గావించి | నాత్మ నానై వయం
చాకనయ్యశేష దృశ్యదృగ్వృత్తులను నిషేధించుకొనుచు | ననిశ మాత్మావలో
కనమొనరించుచుంట | నిర్గుణ ధ్యానమనఁ జెల్లు నిర్మలాత్మ *వ॥ ఇట్లు ధ్యాన ప్రకారం
బింక ధారణాక్రమంబు వినుమని యిట్లనియె * సీ॥ ఆధారమణి పూరకాబ్జాత ము
ఖ్య చక్రాంతస్థలంబులయందె కాని | జీవప్రవర్తన వ్యాప్తి తావద్దలాంభోజమ
ధ్యంబునందె కాని | భ్రూమధ్య దృష్టిశోభిత హృత్సరోదీప్త బిందునాసికాశిల
యందె కాని | యా ప్రాంత రేచకాద్యాది ప్రయోగ పయుక్తాత్మ మంత్రార్థంబునం
దె కాని | భానుకోటి ప్రభాభాసమాన | మగు సహస్రారకమలంబునందె కాని |
ప్రబలమగు చిత్తమరికట్టఁబడుచునుంట | ధారణాయోగమునఁ బడు సర్వనిరత *
వ॥ ఇది ధారణానంతరంబింక సమాధి సవికల్పకంబును నిర్వికల్పకంబును నద్వ
యంబువ్యాపకము సవికల్పంబు బహిరంతర్గత దృశ్యశబ్దంబుల ననుసరించి చతుర్వి
ధంబగు నిర్వికల్పంబు బాహ్యాభ్యంతరంబుల ననుసరించి ద్వివిధంబగు నట్లగుటం
జేసి తత్క్రమంబును క్రమంబునఁ జెప్పెద నాకర్ణింపుము॥ ... ... *

గీ॥ మొదటగానుపించునెల్లెడఁ దా భాస । కళలుతనకు వేరు గావటు
చు । దెలియుతెలివినెపుడు దెలియుట బాహ్యదృ । శ్యానువిద్ధయనగనల
రువత్స ✳ క॥ అంతరమగుద్విదళంబున । వింతగఁజూపడెడుకళల వీక్షింపు
చుచా । సంతసమందుచునుండుట । లంతర్దృశ్యానువిద్ధయనబడుసుమతీ ✳
గీ॥ బాహ్యమున వెక్కుగా వినబడెడిశబ్ద । తతుల తెలిసి తెలివియే తాన
టంచు । దెలిసియానందరసమున దేలుచుంట । బాహ్యశబ్దానువిద్ధనా బ
డుమహాత్మ ✳ క॥ అంతర్హృదయనభంబున । సంతసపడ మోయు ప్రణ
వశబ్దంబులనా । ద్యంతము విను తను దెలియుట । లాంతరశబ్దానువిద్ధయన
బడువత్స॥ ... ... ✳
గీ॥ బాహ్యదృశ్యశబ్దపటలంబుగనునాత్మ । గనుట బాహ్యనిర్వికల్పమౌం
త । రస్థదృశ్యశబ్దరాశిగన్గొనునాత్మ । గనుటలోనినిర్వికల్పమనఘ ✳ వ॥
యిదిసమాధిప్రకారంబు మరియును ✳ క॥ యమనియమాదులచేనిట్ల
మరెడియభ్యాసయోగమది గొనచిత్తం । బమలంబగునణిమాద్య । ష్టను
శిద్ధులుగలుగును వివిధంబెట్లనినన్ ✳ క॥ వినుమణిమయనంగమహిమ । యు
నగరిమయున్నాగలఘిమయునప్రాప్తియునం । గనుప్రాకామ్యేశత్వము । ల
నగవశిత్వమునశిద్ధులష్టవిధంబుల్ ॥ ... ... ✳
వ॥ అదియెట్లంటేని ✳ సీ॥ అణుజంతువులయందు నణువై చరించుట లణి
మాహ్వయైశ్వర్యమలఘుచరిత । యబ్జజాండాది మహన్మహుండై యుంట
మహిమాఖ్యభూతినిర్మలవిచార । బ్రహ్మాండమునకంటె భారమై యుండుటగ
రిమాఖ్యసంపత్తికలుషదూర । యమరాద్రి సదృశుడై సూక్ష్మగతినుంట
లఘిమావిభూతిసల్లలితహృదయ । వాంఛితార్థావలంబనా వాప్తిప్రా
ప్తి । గగనగమనాదిసిద్ధిప్రాకామ్యశక్తి । శశిముఖినియామకత్వమీశ
త్వమఖిల । జీవవశ్యప్రవృత్తి వశిత్వమనఘ॥ ... ... ✳
వ॥ యిట్లభ్యాసయోగంబువలన నణిమాది సిద్ధులు సిద్ధించు నింతియె

కాని మోక్షంబు గలుగనేర దదియునుం గాక మోక్ష సాధనంబయిన జ్ఞానంబునకు విఘ్నబాహుళ్యంబు సంపాదించుగావున నిది యభ్యాసయోగ ప్రకారంబు వెండియు జ్ఞానయోగంబున నాత్మజ్ఞానం బదియే రాజయోగంబని చెప్పె ననినవిని యివ్విధం బెవ్విధంబున నెరుంగించె నెరుంగింపవే యని ధర్మనందనుండు శంతననందను నడుగుటయును॥ ... ... ※

—— ※ఆశ్వాసాంతము-※ ——

క॥ త్రిపుటీసమూహవిలక్షణ। త్రిపదసమాహృతబలిప్రతిష్ఠితభువనా। త్రిపదాధికపదవితరణ। త్రిపురాంతకచాపహరణ త్రిగుణోత్తరణా॥ ... ... ※

స్రగ్విణీవృత్తము॥ త్రివిగ్రహావిలక్షణా త్రిదశలోకసంరక్షణా। త్రివర్ణమయరూపకా త్రిభువనాంతరవ్యాపకా। త్రివేదపదసంచగా త్రికరణక్రియాగోచరా। త్రివృత్త్యవిషయాశయా త్రిమతవాగభేదాశ్రయా॥ ... ... ※

ఉ॥ కైటభనామదైత్యబలగర్వదవాగ్ని కృపీటభర్తహృత్కూటనిజాంఘ్రిపద్మనతకోటిద కోటిలలాటపట్టిరా। ఘోటమహోహవోర్వ్యజిత ఘోరనిశాట ధనుక్రియానిరా। ఘాటమణిప్రభాపటలకాంతకిరీటవిదేహజాధిపా॥ ... ... ※

మాలినీవృత్తము.

కథితనిగమసూత్రాకల్పితాజాండచిత్రా। ప్రథననిహతదైత్యాప్రాభృతానందచైత్యా। ప్రథమచరమవర్జా భజితతారాతిగజా। పృథుశరణనిమిత్తప్రీతవైదేహిచిత్తా॥ ... ※

గద్యము.

ఇతి శ్రీమద్గురులింగమూర్తి చరణ కమల సేవాపిధేయ తద్గురుకటాక్ష వీక్షణాసగ్రహోపలక్షిత శ్రీరామమంత్రోపాసనాప్రకార జ్ఞానధారేయ తన్మంత్రాధిష్ఠానదేవతా తత్వానుసంధాన లక్షణ భాగధేయ వేదాంతకవితా విచిత్ర విజ్ఞేయ బ్రహ్మవిద్వజ్జనగేయ పరశురామపంతుల రామమూర్తి నామధేయ ప్రణీతంబయిన శుకచరితంబను వేదాంతగ్రంథంబునందు తృతీయాశ్వాసము ॥ ... ... ※

—※—

శుకచరిత్రమునందలి

తృతీయాశ్వాసము

ముగిసెను.

—

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

శ్రీసీతారామచంద్రగురుపరబ్రహ్మణేనమః.

శుకచరిత్రము.

చతుర్థాశ్వాసము.

శ్రీమదయోధ్యాపట్టణ। ధామసహస్రాయుతోష్ణధామసమపరం।
ధామయశోనిర్జితహిమ। ధామాసుగుణాభిరామదశరథరామా ॥

సీ॥ అవధరింపుము పాండుపుత్రాగ్రజునకు। నాపగాపుత్రుడీట్లని యానతిచ్చె। నట్లుముని రాజయోగమాత్మానుభవము। గానుచు జెప్పిన విని శుకుడని యెనిట్లు॥ క॥ మునివర యాత్మజ్ఞానం।బనునదియే రాజయోగమదియు ముక్తికి సా।ధనమని జెప్పితిరది। నను వుగ తత్క్రియ తెలియనానతియీవే॥ వ॥ అనిన యవ్వ్యాసమునీంద్రుండిట్లనియె॥ ఉ॥ యోగిజనాశ్రితానిలని యోగము సాధకలక్ష్యలక్షణో। ద్యోగము దేహతత్త్వ విని యోగము సంతతముక్తికామినీ। భోగము నిత్యసత్త్వగుణ పూగము దృష్టపరాత్మజీవనం। యోగము నొందజేయు భవయోగవియోగము రాజయోగముల్॥ క॥ ఈరాజయోగమార్గం। బేరసికులెరుంగ రెరిగిరేని నిరూఢసం।సారభయము డిగి పరత।త్త్వాగాధనిముక్తులగుదురపు డేతలంపన్॥ క॥ యాగంబునకంటెను సుశ్రుతి। భాగంబునకంటె భక్తిభావనకంటెన్। యోగంబునకంటెను ఘన। యోగంబీపరమరాజయోగము వత్సా॥ క॥ ఘనమురహస్యంబుత్తమ।మనుభవమై యొప్పుమరియు నయోగ్యా

గంబుగా । నీను తారకమన సాంఖ్యం । బనన మనస్కమన త్రివిధ మహాయోగధరి
త్రిగా ॥ క॥ తారకముచిత్తచలనవి। దారకమాసాంఖ్యమాత్మతత్త్వవిచారా। ధా
రకమమనస్కము శుక। కారకమై యొప్పుసత్పథకారకము ననుచున్॥ వ॥ అట్లగు
టం జేసి మొదలు తారకయోగంబుపదేశించెద తదుద్దేశచిత్తుండవై యాక
ర్ణింపుము॥ క॥ తారకము భవాంభోనిధి। తారకమరివర్గపద్విదారక మఘ
సం। హారకము తత్త్వసారా। ధారకము మనోవిశుద్ధికారక మరయన్॥ క॥ తా
రక మెరుగని వినయా। స్వారికి గతిలేదు గాన సద్గురుకృపచే। తారక మెరుంగుచి
త్తం। స్వారికి సులభము గముక్తిసౌఖ్యము గలుగున్॥ క॥ వినుమా తారకయో
గం। బను నపరఖేచరి యన నంగభూచరియనగా। ఘనమధ్యమయనషణ్ముఖి
యన శాంభవియనగ ముద్రలైదుగలుంగున్॥ వ॥ అవి యెట్లంటేని॥ సీ॥ చతురు
పుల్విష్ట్వి విచ్చుక నైన ఫాలదేశము గనుంగొనుట ఖేచరి కుమార। కన్నులు గదలిం
పక నాసికాగ్రదర్శనము సైకొనుట భూచరి కుమారా। యరగంటిచూపుల
నాగ్రాణమధ్యంబుల క్ష్యవెట్టుట మధ్యలక్ష్యమనఘ। కర్ణచతుష్ఠాన్సి క
లుమూసి భ్రూమధ్యమున చూపులిడుట షణ్ముఖి బుధేంద్ర। లోనలక్ష్యంబు వె
లిని విలోలదృష్టి। గలమనోనిలకరణవికారయుక్తి। నాదబిందుకళానుభవాది
భూగ। యగు నదియె శాంభవీదృష్టి యరసి తనయ॥ గీ॥ అందు పూర్వోక్తల
క్ష్యత్రయంబు కళల। మాత్ర మెరుగించు టక్కున ముహితలక్ష్య। యోగము వర
నాదబిందుకళలోన నతులనా। దెలుపు షణ్ముఖియందతి సులభ మనఘ॥ క॥ షణ్ము
ఖి వికచాంభోరుహ। షణ్ముఖికర విజితకర్మ చక్షుస్ఛ్రాణ్సా। షణ్ముఖిగత రాగా
ద్యరి। షణ్ముఖి యనగా ప్పుయోగి పన్న తముడు చుమీ॥ వ॥ అట్లగుటం జేసి తత్ప్ర
కారంబు వినుము॥ క॥ శ్రీగురులబ్ధిమ్ముద్రా। ఘణితిశ్వ్రుతియుక్తగము మూయ
ప్రాణము ప్రేమ కాగా। చిణియానుచు మొదలు నటచిణి। ఢిణియన చున్ ప్రే
యుహృత్కరయచ్ఛీమనుదయమై॥ ... ... *

సీ॥ ఆకు పువ్వులనాత్మనర్చించి దేహిగోమిందిమున్ ఘంటవాయించె
నగ। కాన్నాద్యసురజంయుకాంక్షియై యాత్మ చక్రిమనోదరంబు పూరించె నన

గీ॥ పూ వెంట్రుకను తంత్రి బూని విస్తృత బ్రహ్మరంధ్ర వల్లకి మీటుచుండె ననఘు॥
తతమనః పవనములు లాలింపగా నాత్మ పాడుచుపరసతి యాడె ననగ। కరణవ
ర్తను లనుగాయకుహ్వ వ్యయువర్గ హస్తముల సుషుమ్న యానె డుమరళి। బూ
ని చిన్మరారి పూరించె ననమనో। వీణ ప్రణవరవము వెలయుచుండు॥ క॥ అరి
వర్గంబు లనడి పెను। మరి పెంపున నాత్మనృపతి మొనచూపిన సంగరమున నాజై
రణా పటహము ఘో। మొరయుచు చిరవంగ ప్రణవము నినాదించున్॥ క॥ మాయాసతి
నాడింపగ। కాయజనసుదీప్త ప్రభుఘనఘటాహ్వానయ। జ్ఞేయతురీయ్యవృ
దంగము। వాయించె ననఁ బ్రణవరవము ఘూర్ణిల్లున్॥ క॥ నిటలాభ్రమున
దృగంబుద। పటలము పూరింపఁ జిత్ప్రభా లైరమ్యసుఖో। త్కటవృష్టి గురియ
మెరిమిన। ప్రణవదశారవము మహాద్భుతమెసగున్॥ వ॥ ఇట్లు చిటీనాదంబును
చిణీ ఝిణీనాదంబును శంఖనాదంబును వీణానాదంబును తాళనాదంబును వే
ణునాదంబును భేరినాదంబును మృదంగనాదంబును మేఘనాదంబును నను దశవి
ధనాదంబులనవలోకింపవలయు మరియును॥ క॥ నాదము గతసంసారవిషాద
ము సంగతమనఃప్రసాద ముపరమా। మోదము చిన్మయతత్త్వా। భేదంబని తెలు
పు నిట్లు పెక్కు శ్రుతులున్॥ ... ... *

వ॥ అనియు నాదస్వరూపం బెఱింగించి వెండియు చిత్స్వరూపంబు నిరూపిం
చెద వినుమని యిట్లని వౌ॥ క॥ ఆచార్యోక్తి నిమీలితలోచనులై ద్వాదశ
లోకింతు న। గ్రోచరమగు బహువిధ। ద్రోచిపరంపరలు చిత్స్వరూపంబగు
చున్॥ సీ॥ తొలుత హృదయనభమున దోచుచూచిన చూపు। లగు చుక్కనుల వెం
టనరుగ నది మా। మనము గానదాని మధ్యదేశమునందు। గగనపంచకంబు గా
నుపించు॥ ॥ అది యెట్లంటేని॥ సీ॥ వలయు నిర్మలము శేవమనాకారమైకడుగు
ణవిరహితాకాశనలరు। నిబిడనిస్ఫురతరనీరంధ్రగాఢాంధకారమై తగు పరా
కాశమమర। ప్రజ్వాలికాజ్వాలాత్ప్రళయబడవానలాకారంబగుచు మహాకా
శమొప్పు। విచిత్రామితవితతవిద్యుతిసంభృతంబునై తత్వనభంబు దనరు।
ఖండమార్తాండమండలశతసహస్ర। కాంతిశోభితమై సూర్యగగనమొప్పు। న

నగయిట్లు హృదభ్రంబునందు దోచు। గగనకంపకము సకళ్ళ మెరుపించు॥ వ॥
అట్లగుటం జేసి॥ సీ॥ తోయదసంపోవ దూరవైతగుశరం ...ల శుభ్రాన్త
శీతలమనంగ। స్థిరసుహాసమధ్య రాత్రిసమావృతంబగుచు ప్రగాఢ ధ్వాంతబంధు
రమనంగ। సతతవర్షాకాలసంపులంబగువారి స్రుతనీలజీమూత బృందమనగ। వ
ర్యస్తమోవినాశకరంబయి చలించు సౌదామినీలతా సంఘమనగ। ఘనసవ్యగ్ర
హాసప్తర్షిగణముతోడ। నిత్యము వెలుంగు తారక నివహమనగ। సంచమాంత
రమునను గన్పడు వియత్తు। మహేశ్వ యోగ క్షరదటిస్ఫృక్షమండపములు॥ సీ॥ తరుణ
భాకీంద్ర కాంతానుధ్యాటనస్ఫురితదావానల జ్యోతియనగ। మహిత మా
ధవమానమధ్యాహ్న కాలదీపితలోక బాంధవబింబమనగ। సకలరాకా నిశా
సముదయసంపూర్ణ షోడశకళాశాలి మండలమనంగ। వాజ్యహుతోత్రవాహ
జ్వాలస్ఫూర్తిప్రకాశితాధ్వరవహ్నిరాశియనగ । కలితసంతప్తహేమనిభాన్య
కాంతిపుంజ మనని జాకృతిపంచన భోంతరంబు। నందు గనుపట్టు విజ్యోతిరభి
హితహి। మాంశుదహనహిరణ్యయమండలములు॥ వ॥ ఇవ్విధంబున పంచా
కాశమధ్యంబున మండితంబులగు వియన్మండలతమోమండల మేఘమండల
విద్యున్మండలతారామండల జ్యోతిర్మండల సూర్యమండల చంద్రమండల వ
